కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
విలేఖరులు కావలెను.
సెల్: 9393949345



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 306 విశాఖపట్నం, 24 సెప్టెంబరు 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## నేడు కోర్టు కొత్త భవనాల ప్రారంభం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లా కోర్టు అవరణలో నూతనంగా నిర్మించిన పది కోర్టుల భవన సముదాయాన్ని ఆదివారం ఉదయం 10.30 గంటలకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రారంభిస్తారని ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి ఆలపాటి గిరిధర్, విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతపల్లి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ యు.దుర్గా ప్రసాదరావు, జస్టిస్ డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు, జస్టిస్ రవి చీమలపాటి, గౌరవ అతిథులుగా హాజరవుతారని తెలిపారు.

## గిరిజనులకు ఉపాధి కల్పనకై ప్రత్యేక కృషి: అనంత నాయక్




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** గిరిజనాభివృద్ధికి పటిష్టమైన చర్యలు చేపట్టి గిరిజనుల జీవనోపాదులు మెరుగు పరచాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంత నాయక్ చెప్పారు. గిరిజనులకు ఉపాధి ఉద్యోగాలు కల్పించాలని పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన చరిత్రపై అధికారులకు అవగాహన ఉండాలన్నారు. గిరిజన హక్కులు కాపాడాలని పేర్కొన్నారు. . గిరిజన భాషలను, గిరిజన

(మిగతా 2లో)

## అనకాపల్లి జిల్లాలో నేర నియంత్రణపై ఎస్పీ సమీక్ష




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించి, దర్యాప్తు లో ఉన్న సాధారణ మరియు తీవ్రమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, పోక్సో యాక్ట్ కేసులు, 174 సి.ఆర్.పి.సి కేసులు, గంజాయి కేసులు మరియు మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి, ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగులో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... ముఖ్యమైన కేసులు అనగా రౌడీ షీటర్లు భౌతిక దాడులకు పాల్పడిన మరియు కబ్జా నేరాలకు పాల్పడిన కేసులు, గంజాయి అక్రమ రవాణా కు పాల్పడుతున్న కేసులు తో పాటు ఇతర ముఖ్యమైన కేసుల గురుంచి అధికారులు ప్రతిరోజు సమీక్షించి దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసి, కోర్టులో నేరాభియోగపత్రం సమర్పించి, సాక్షులకు సమయానికి హాజరు పరుస్తూ కేసు విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయంతో పని చేస్తూ నిర్ణీత సమయంలో నిందితులకు కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అలాగే గంజాయి అక్రమ రవాణా లో చురుకుగా పాల్గొనుచున్న నిందితులపై ప్రత్యేక నిఘా కొనసాగించి, అట్టి వారిపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేయుటకు చర్యలు చేపట్టాలన్నారు. ఎం.ఎస్.జె కోర్టు, విశాఖపట్నం పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోవింద్ గారు గంజాయి కేసులలో శిక్షలు పడేందుకు అధికారులకు సూచనలు చేశారు.

వినాయక నిమజ్జనం సమయంలో ఎటువంటి

(మిగతా 2లో)

## తొలి రోజు ముగిసిన చంద్రబాబు సీఐడీ విచారణ



**రాజమహేంద్రవరం:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు తొలి రోజు సీఐడీ విచారణ ముగిసింది. రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు కాన్ఫరెన్స్ హాలులోనే అధికారులు విచారణ చేపట్టారు. సీఐడీ డీఎస్పీ ధనుంజయుడు నేతృత్వంలోని 12 మంది సభ్యుల బృందం ఆయన్ను ఉదయం 9.45 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విచారించింది. చంద్రబాబు తరఫు న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ సమక్షంలో ఈ విచారణ కొనసాగింది. విచారణకు ముందు, తర్వాత చంద్రబాబుకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

చంద్రబాబును రెండు రోజుల పాటు సీఐడీ కస్టడీకి ఇస్తూ విజయవాడలోని ఏసీబీ న్యాయస్థానం శుక్రవారం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం జ్యుడిషియల్ రిమాండులో ఉన్న చంద్రబాబును రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం ప్రాంగణంలోనే విచారించాలని కోర్టు సూచించింది. శని, ఆదివారాలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల మధ్యే విచారించాలని, గంటకోసారి అయిదు నిమిషాల విరామమిచ్చి న్యాయవాదిని సంప్రదించుకునేందుకు అవకాశమివ్వాలని పేర్కొంది. ఈ మేరకు ఏసీబీ న్యాయస్థానం

(మిగతా 2లో)

## ప్రజల ఆరోగ్యమే పరమావధిగా సేవలు అందించండి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎల్లవేళలా ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సుని కాంక్షిస్తూ నిస్వార్థంగా సేవలు అందించే వ్యక్తుల్లో నర్స్ ఎంతో కీలకమని డాక్టర్ వైయస్సార్ వైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ కె. బాబ్జి అన్నారు. శనివారం సిరిపురంలోని వీఎంఆర్డీఏ చిల్డ్రన్ అరేనలో నిర్వహించిన సెయింట్ లూక్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, విజయ లూక్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ గ్రాడ్యుయేషన్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. బాబ్జి నర్సింగ్ విద్యను పూర్తి చేసిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ

(మిగతా 2లో)

## ఇకపై డిజిటల్ కార్డులకు కూడా రాయితీ అవకాశం




ఏపీలో సీనియర్ సిటిజన్లకు(వృద్ధులకు) ఆర్టీసీ గుడ్ న్యూస్ చెప్పింది. గతంలో కరోనా సమయంలో రాయితీలు ఎత్తేసి ఆ తర్వాత పునరుద్ధరించిన ఆర్టీసీ.. ఇప్పుడు మరో అంశంలోనూ వృద్ధులకు ఊరట లభించే నిర్ణయం తీసుకుంది. దీంతో ఇకపై ఆర్టీసీ బస్సులో ప్రయాణించే సీనియర్ సిటిజన్లు ఎలాంటి కార్డులు లేకుండానే టికెట్ పై రాయితీ లభించే అవకాశం కల్పించనున్నారు. ఈ మేరకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్రంలో ప్రస్తుతం నడుస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ఆరు రకాల ఐడీ కార్డులు చూపిస్తే టికెట్ పై 25 శాతం రాయితీ ఇస్తున్నారు. ఇందులో ఆధార్ కార్డు, సీనియర్ సిటిజన్

(మిగతా 2లో)

## నగర అభివృద్ధికి బహుళ ప్రాజెక్టులతో ప్రణాళిక : జవహర్ రెడ్డి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే అత్యంత కీలకమైన నగరం విశాఖపట్టణం అని దీని అభివృద్ధికి బహుళ ప్రాజెక్టుల రూపకల్పనతో బృహత్తర ప్రణాళిక సిద్ధం చేసి, దానికి అనుగుణంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్ళాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్ రెడ్డి పేర్కొన్నారు. వేల కోట్లతో విశాఖపట్టణం వీఎంఆర్డీఏ పరిధిలోని మూడు జిల్లాల్లో చేపట్టబోయే పలు ప్రాజెక్టుల రూపకల్పన, అభివృద్ధి, సంబంధిత అంశాలపై స్థానిక వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, జాయింట్ కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, మెట్రో ఎండీ, తదితర అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. బహుళ ప్రాజెక్టులతో విశాఖ రూపరేఖలు మారిపోతాయని, కావున పక్కా మాస్టర్ ప్లాన్ తో ముందుకెళ్లాలని అధికారులకు సూచించారు. ఈ క్రమంలో వీఎంఆర్డీఏ పరిధిలో చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి మెట్రో రైలు కారిడార్ గురించి పీపీటీ ద్వారా జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ వివరించారు.

ఈ సందర్భంగా

(మిగతా 2లో)




## జిపిఎస్ ను వ్యతిరేకిస్తూ శ్రీకాకుళం తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర మంత్రివర్గం గ్యారంటీ పెన్షన్ స్కీం జిపిఎస్ ను ఆమోదిస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయులు పాత తాలూకా కేంద్రాల ముందు నిరసన చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం తాసిల్దార్ కార్యాలయం ముందు ఉపాధ్యాయులు ఈరోజు సాయంత్రం నిరసన చేపట్టారు. అధికారులకు రాకముందు ప్రస్తుత ముఖ్యమంత్రి సిపిఎస్ ను వారం రోజులలో రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చి నాలుగున్నర ఏళ్ళు దాటుతున్నా, సిపిఎస్ రద్దు చేయలేదు సరి కదా, గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ పేరుతో ఉపాధ్యాయులు ఉద్యోగులను మోసపుచ్చే విధంగా తయారైందని ఉపాధ్యాయులు మండిపడ్డారు. పాత పెన్షన్ విధానం తప్ప మరేది ఆమోదించేది లేదని ఉపాధ్యాయులు తేల్చి చెప్పారు. ఈ నిరసన ప్రదర్శనలు ఫ్యాప్టో సభ్య సంఘాల నాయకులు, సిపిఎస్ ఈఏ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరిమి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులు ఉపాధ్యాయులకు సిపిఎస్, జిపిఎస్ విధానాలు ఆమోదయోగ్యం కాదని, ఓ పి ఎస్ అంటే పాత పెన్షన్ విధానం మాత్రమే ఆమోదయోగ్యమని పేర్కొన్నారు. చౌదరి రవీంద్ర మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉద్యోగులను మోసపుచ్చే విధంగా ఇచ్చిన మాట తప్పడం సరి కాదని అన్నారు. టీ చలపతిరావు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేస్తామని మాట ఇచ్చి ఈరోజు జిపిఎస్ పేరుతో సిపిఎస్ విధానాన్ని అమలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎస్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలన్నీ ఏకమై ఈ పరిస్థితిని పోరాటంతో ఎదుర్కొంటామని పిలుపునిచ్చారు, చావలి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచీకరణలో భాగంగా ప్రభుత్వం ఉద్యోగుల బాధ్యతలను క్రమక్రమంగా వదిలించుకుంటుందని, అందులో భాగమే సిపిఎస్లు జిపిఎస్లు అమలు చేయడమని పేర్కొన్నారు. పైడి శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ ఉద్యోగులు ఉపాధ్యాయులు ఈ రకమైన ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని, ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. దాసరి రామ్మోహన్రావు మాట్లాడుతూ నిర్బంధాలు ఉపాధ్యాయుల ఉద్యోగుల ఆందోళనలను ఆపలేవని, ప్రభుత్వ నడవాలంటే ఉద్యోగుల సహకారం అవసరమని, ఆ ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించిన రోజు ప్రభుత్వాలకు భవిష్యత్తు ఉండదని, ఈ విధంగానైనా సిపిఎస్, జిపిఎస్ ను అడ్డుకుని తీరతామని మాట్లాడారు. సదాశివుని శంకర్రావు మాట్లాడుతూ ఉద్యోగుల ఉపాధ్యాయుల సంక్షేమాలు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉన్నదని, అది విస్మరించి ఉపాధ్యాయులకు పెన్షన్ నిరాకరించటం సమంజసం కాదని పేర్కొన్నారు. కొప్పుల డేనియల్ మాట్లాడుతూ ఉద్యోగుల ఉపాధ్యాయులు ఐక్యత వర్ధిల్లాలని, ఉద్యమాలతోనే ఉద్యోగుల ఉపాధ్యాయుల సంక్షేమం ముడిపడి ఉన్నదని అన్నారు. నిరసన ప్రదర్శన అనంతరం స్థానిక తహసిల్దార్ వారికి మెమొరండం సమర్పించారు. నిరసన ప్రదర్శనలో కరిమి రాజేశ్వరరావు, చౌదరి రవీంద్ర పాల్గొన్నారు.

# రక్త దానం చెయ్యండి ప్రాణదాతలు కండి

### బీజేవై ఎమ్ రక్త దాన శిబిరంలో జిల్లా ఇంచార్జీ పెనుమత్స పరుశురామరాజు



అల్లూరి జిల్లా, హుకుంపేట, (విశాఖ సమాచారమ్): గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి అని అవి గిరిజన మహిళలు లో ఎక్కువగా ఉంటున్నాయి అందుకు గిరిజన ప్రాంతాల్లో యువత రక్తా దానం చేసి ప్రాణాలను కాపాడాలని బీజేపీ అరుకు పార్లమెంటు జిల్లా ఇంచార్జి పెనుమత్స పరుసరమరాజు పిలుపునిచ్చారు, ఆయన బీజేవైఎం (భారతీయ జనతా యువ మోర్చా ) ఆధ్వర్యంలో హుకుంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో బీజేపీ అరకు పార్లమెంట్ ఇంచార్జి పరశురామరాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు,అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి వర్యులు శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినోత్సవం సందర్బంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు,కేకులు కట్ చేసి డబ్బులు వృధా చేయకుండ, వీలైనంత మేరకు సమాజ సేవ చెయ్యాలనేది మోదీ ఆకాంక్ష అన్నారు, ఈ నెల 17 నుంచి వచ్చే నెల 2 వ తారీకు గాంధీ జయంతి వరకు ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయాని పేర్కొన్నారు, ఈ సందర్బంగా స్వచ్ఛందగా ముందుకు వచ్చి రక్త దానం చేసిన యువత, మరియు పార్టీ శ్రేణులకు ఆయన అభినందనలు తెలిపారు,ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె సింహ చలం,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏం గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు జి కొండ బాబు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పీ మత్స్య కొండ బాబు, పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఏం శాంత కుమారి,అరకు అసెంబ్లీ కన్వినర్ బీ ధర్మ రాజు, పాడేరు అసెంబ్లీ కన్వినర్ కె కృష్ణ రావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, మండల అధ్యక్షులు వీ గానన్న, అరకు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వినర్ సింహ చలం, సోషల్ మీడియా కో కన్వినర్ జి బలరాం, కృష్ణ,ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది,ఎన్. ఎస్. ఎస్ వాలింటర్ లు,తదితరులు పాల్గొన్నారు

ఆదివారం 24-09-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
భాద్రపద మాసం

పంచాంగం

తిథి : శు. దశమి తె. 03.53
నక్షత్రం : పూర్వాషాఢ ఉ. 10.35
వర్జ్యం : సా. 05.52 ల 07.23

## ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మండలంలో శనివారం నాడు ఇళ్ల నిర్మాణపరిశీలన కార్యక్రమంలో భాగంగా లైన్ కొత్తూరు గ్రామ పంచాయతీ మఱ్ఱిబంద గ్రామంలో గల జగనన్న లే అవుట్ లో జరుగుతున్న 17 ఇళ్ళ నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డి వై ఈ ఈ, హౌసింగ్ ఎ ఈ, పంచాయత్ రాజ్ ఎ ఈ, ఆర్ డబ్ల్యూఎస్ ఎ ఈ,వెలుగు ఏపీఎం రాణి,కొల్లి త్రినాథ్ లు పాల్గొన్నారు.

# కాచిగూడ- యశ్వంత్‌పూర్, చెన్నై- విజయవాడ టికెట్ ధరలు

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల ప్రజలకు మరో రెండు వందే భారత్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. దేశవ్యాప్తంగా 9 వందే భారత్ రైళ్లను ఒకేసారి ఈ నెల 24న ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఇందులో కాచిగూడ- యశ్వంత్‌పూర్, చెన్నై - విజయవాడ మధ్య నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు కూడా ఉన్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ రూట్లలో మెరుగైన సదుపాయాలతో వస్తున్న ఈ రైళు ప్రయాణికుల అవసరాలను తీర్చనున్నాయి. తాజాగా వీటి టికెట్ ధరలు వెల్లడయ్యాయి.

కాచిగూడ-యశ్వంత్‌పూర్ 1600

కాచిగూడ నుంచి యశ్వంత్‌పూర్ (20703) మధ్య బుధవారం మినహా మిగిలిన ఆరు రోజులు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అందుబాటులో ఉంటుంది. ఆయా రోజుల్లో ఉదయం 05:30 గంటలకు రైలు కాచిగూడ నుంచి ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం 2 గంటలకు యశ్వంత్‌పూర్ (బెంగళూరు) జంక్షన్ చేరుకుంటుంది. 610 కిలోమీటర్ల దూరానికి 8.30 గంటల ప్రయాణం ఉంటుంది. మధ్యలో మహబూబ్‌నగర్ (6.49), కర్నూలు సిటీ (8.24), అనంతపురం (10.44), ధర్మవరం జంక్షన్ (11.14) స్టేషన్లలో ఆగుతుంది. కాచిగూడ నుంచి యశ్వంత్‌పూర్‌కు ఛైర్‌కార్ టికెట్ ధర రూ.1600గా రైల్వే శాఖ నిర్ణయించింది. ఎగ్జిక్యూటివ్ ఛైర్‌కార్ ధర రూ.2915గా నిర్ణయించారు. ఇందులో కేటరింగ్ ఛార్జీలు అంతర్భాగంగా ఉంటాయి.

తిరుగు ప్రయాణంలో ఈ రైలు (20704) మధ్యాహ్నం 2.45 గంటలకు యశ్వంతపూర్‌లో బయల్దేరుతుంది. రాత్రి 11.15 గంటలకు కాచిగూడ స్టేషన్‌కు చేరుకుంటుంది. ధర్మవరం జంక్షన్ (4.59), అనంతపురం (5.29), కర్నూలు సిటీ (7.50) మహబూబ్‌నగర్ (9.34) స్టేషన్లలో నిమిషం చొప్పున ఆగుతుంది. తిరుగు ప్రయాణంలో మాత్రం ఛైర్‌కార్ టికెట్ ధర రూ.1540 గానూ, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ ధర రూ.2865గానూ రైల్వే శాఖ నిర్ణయించింది. కేటరింగ్ ఛార్జీల్లో వ్యత్యాసమే ఇందుక్కారణం.

**ఆరున్నర గంటల్లో విజయవాడ- చెన్నై**

తెలుగు రాష్ట్రాల్లో అత్యంత రద్దీ రూట్లలో ఒకటైన చెన్నై-విజయవాడ (20677) మధ్య ఇంకో వందేభారత్ రైలు అందుబాటులోకి వస్తోంది. ఈ రైలు 517 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 6.40 గంటల్లో చేరుకుంటుంది. మంగళవారం మినహా మిగిలిన ఆరు రోజులు ఈ రైలు అందుబాటులో ఉంటుంది. ఉదయం చెన్నైలో ఉదయం 5.30 గంటలకు బయల్దేరే ఈ రైలు మధ్యాహ్నం 12.10 గంటలకు విజయవాడ



చేరుకుంటుంది. మార్గమధ్యంలో రేణిగుంట (7.05), నెల్లూరు (8.39), ఒంగోలు (10.09), తెనాలి (11.21) స్టేషన్లలో ఆగుతుంది. ఛైర్‌కార్‌లో రూ.1320, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ ధరను రూ.2540గా రైల్వే శాఖ నిర్ణయించింది.

తిరుగు ప్రయాణంలో ఈ రైలు (20678) మధ్యాహ్నం 3.20 గంటలకు విజయవాడ నుంచి చెన్నై బయల్దేరుతుంది. రాత్రి 10 గంటలకు చెన్నై చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఛైర్ టికెట్ ధర రూ.1420, ఎగ్జిక్యూటివ్ క్లాస్ ధర రూ.2630గా నిర్ణయించారు. ఇరువైపులా నిర్దేశిత స్టేషన్లలో ఒక్కో నిమిషం మాత్రమే రైలు ఆగుతుంది. ఒక్క రేణిగుంటలో మాత్రమే 5 నిమిషాల స్టాపును నిర్దేశించారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## ప్రజల ఆరోగ్యమే పరమావధిగా సేవలు అందించండి




ప్రజల ఆరోగ్య సంరక్షణ పరమావధిగా విస్తృత సేవలు అందించాలని పిలుపునిచ్చారు. తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఎదుట వ్యక్తి ప్రాణాలను కాపాడడానికి పోరాడే సోదరిగా నర్సులు ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచారని అన్నారు. వైద్య సహాయం అవసరమైనప్పుడు మనకు సపర్యలు చేస్తూ త్వరగా ఆరోగ్యం మెరుగు కావడానికి అవసరమైన మానసిక ధైర్యాన్ని అందించే వృత్తుల్లో ఇది ఒకటిగా నిలుస్తోందని చెప్పారు. మైత్రి భావన కలిగి ఉండడం ఎంతో అవసరమని చెప్పారు. సాటి మనిషి పట్ల ప్రేమ, జాలి, కరుణ కలిగి ఉంటూ సహనంతో నడుచుకుంటూ మన ఎదురుగా దర్శనమిచ్చే దేవుడుగా నర్సులు నిలుస్తారనడంలో సందేహం లేదన్నారు. కోవిడ్ వంటి విపత్కర సమయాలలో కూడా వీరు తమ ప్రాణాలను లెక్కచేయకుండా ఇతరుల ప్రాణాలను రక్షించడానికి అందించిన సేవలు సమాజం ఎన్నటికీ మరువదని అన్నారు. అనారోగ్యంతో వచ్చిన రోగికి చిరునవ్వుతో సమాధానమిస్తూ వారిలో మనో ధైర్యాన్ని నింపే గొప్ప సైకాలజిస్ట్ గా వీరు నిలుస్తున్నారని అన్నారు. సమాజంలో ఎంతో గౌరవం గుర్తింపు కలిగిన ఈ వృత్తిలో అడుగుడుతున్న నర్సింగ్ విద్యార్థులు తమ వృత్తికి మరింత గుర్తింపు, గౌరవాన్ని తీసుకువచ్చే విధంగా నడుచుకోవాలని సూచించారు.

ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. బుచ్చిరాజు మాట్లాడుతూ వైద్య రంగంలో వైద్యులతో సమానంగా రోగికి అవసరమైన సేవలు అందిస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి నర్సులు అందిస్తున్న సేవలు నిరుపమానమని అన్నారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో నర్సింగ్ విద్యను పూర్తి చేసిన వారికి విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని వీటిని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా రాణించాలని సూచించారు. వృత్తిపరమైన ధర్మాలను, నైతిక విలువలను పరిరక్షించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. కేజీహెచ్ పూర్వ సూపరింటెండెంట్ డాక్టర్ జి. అర్జున మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే నర్సింగ్ ఉద్యోగులు నిత్యం ఎంతో ఒత్తిడిలో సైతం సమర్థవంతమైన సేవలను అందించడం జరుగుతుందని చెప్పారు. ఏపీ నర్సెస్ అండ్ మిడ్ వైఫ్ ఏఎన్ఎం అండ్ హెల్త్ విజిటర్స్ కౌన్సిల్ రిజిస్టర్ ఆచార్య కె. సుశీల మాట్లాడుతూ భారతీయ నర్సింగ్ విద్యను పూర్తి చేసిన వారికి విదేశాల సైతం ఉపాధి అవకాశాలు లభిస్తున్న విధానాలని వివరించారు. కార్యక్రమంలో కేజీహెచ్ డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వాణి,సంస్థ చైర్ పర్సన్ శ్రీమతి ఎం.విజయ లూక్, కరస్పాండెంట్ మమత ప్రసాద్, డైరెక్టర్ షాబిలా ప్రీతం, డైరెక్టర్ షైనీ సుమన్, డైరెక్టర్ ప్రీతమ్ లూక్ తదితరులు ప్రసంగించారు.

## గిరిజనులకు ఉపాధి కల్పనకై ప్రత్యేక కృషి : అనంత నాయక్

సాంప్రదాయ కళలు, నృత్యాలు పరిరక్షించి భావి తరాలకు అందించాలని చెప్పారు. గిరిజన యువత వ్యవసాయ పనుల్లో తలిదండ్రులకు సాయం చేస్తుంటారని ఆదిశగా ఒకేషనల్ విద్యను అందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని అన్నారు. వ్యవసాయ భూమి లేని గిరిజన కుటుంబాల కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. విద్య, వైద్య ఆరోగ్య సేవలు, గృహ నిర్మాణ పథకాలు, పౌర సరఫరాలు, తాగునీటి పథకాలు, స్వయం సహాయక సంఘాలు, వ్యవసాయ ఉద్యాన వన శాఖలపై సమీక్షించారు. ప్రతీ గిరిజన గ్రామానికి విద్యుత్ సదుపాయాలు కల్పించాలన్నారు.గిరిజన ప్రాంతంలో ఉన్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకుని వెళతామన్నారు.

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ గిరిజన సంస్కృతి ఆచార 3 సాంప్రదాయాలపై అవగాహన పెంచుకుంటున్నామన్నారు. భూముల రీసర్వే, గృహ నిర్మాణాలు, జల్ జీవన్ మిషన్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మన బడి నాడు, వైద్య ఆరోగ్య సేవలు, సికిల్ సెల్ ఎనీమియా నిర్ధారణ పరీక్షలు, గంజాయి నిర్మూలన, ప్రత్యామ్నాయ పంటలు, ఉద్యాన వనాలు పెంపకం, వ్యవసాయ పథకాల అమలు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎస్టీ కమీషన్ సభ్యులు అనంత నాయక్, ఆయన అధికార బృందాన్ని ఘనంగా సత్కరించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింత్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, గిరిజన సంక్షేమశాఖ డిడి ఐ. కొండలరావు, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి. ఎస్. ప్రభాకరరావు, ఎం. వేంకటేశ్వరరావు, టిసి ఆర్ టి ఎం అధికారి జి. చినబాబు, ఎస్టీ కమిషన్ అధికారులు పి.కె. పరీడా, జయంత్ జె. సరోడే, రాధాకాంత త్రిపాఠి, ఆర్. ఎస్. మిశ్రా, వివిద శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాలో నేర నియంత్రణపై ఎస్పీ సమీక్ష

గొడవలకు ఆస్కారం లేకుండా మరియు అశ్లీల కార్యక్రమాలు జరగకుండా పోలీసు అధికారులు ముందస్తు సమాచారం సేకరించి కట్టడి చేయాలన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు నేషనల్ హైవే, స్టేట్ హైవే లందు హైవే మొబైల్స్ ద్వారా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి, వాహనాలు నిలపకుండా వాటికి కేటాయించిన స్థలంలో పార్కింగ్ చేసుకునే విధంగా హైవే మొబైల్ ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై మరియు హెల్మెట్ ధరించని వారి పై ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలన్నారు.

సైబర్ క్రైమ్స్ వలన జరిగే నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మీకు లోన్ అప్రూవల్ అయిందని సర్వీస్ ఛార్జ్ కోసం పేపర్ వర్క్ కోసం కొంత అమౌంట్ కడితే మీకు లక్షల రూపాయలు లోన్ వెంటనే మీ బ్యాంక్ అకౌంట్లో పడుతుందని ఎవరైనా కాల్ చేసిన మెసేజ్ పంపిన మరియు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వచ్చే ఫేక్ మెసేజ్ లను, లింక్ లను (క్లిక్ చేయరాదు) స్పందించకూడదన్నారు.

ప్రజలు, వ్యాపారస్తులకు సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి, నేరాలు అరికట్టడంలో భాగస్వామ్యులు కావాలని సూచించారు. రాత్రి, పగలు గస్తీలు పునర్వ్యవస్థీకరించి, జైలు నుండి విడుదలైన ఖైదీలపై నిఘా పెట్టి, నేర నివారణకు పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ సందర్భంగా విధులలో ప్రతిభ కనబరిచిన 35 మంది అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలతో పాటు నగదు రివార్డ్ లతో జిల్లా ఎస్పీ సత్కరించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్) , పి.సత్యనారాయణ రావు, నర్సీపట్నం సబ్ డివిజన్ అదనపు ఎస్పీ , అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్., అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ , వి.సుబ్బరాజు, డి.టి.సీ డీఎస్పీ శ్రీ పి.శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్ మూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, వెంకటరావు మరియు ఎస్సైలు రమణయ్య, ప్రసాద్, అప్పన్న భీమరాజు, రఘువర్మ , జిల్లా సిఐలు , ఎస్సైలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## తొలి రోజు ముగిసిన చంద్రబాబు సీఐడీ విచారణ

న్యాయాధికారి హిమబిందు ఆదేశాలిచ్చారు. చంద్రబాబుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించరాదని, ఎలాంటి తీవ్రమైన చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. కస్టడీకి తీసుకునే ముందు, కస్టడీ ముగిసిన తర్వాత ఆయనకు తప్పనిసరిగా వైద్యపరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. విచారణను సీఐడీకి చెందిన వీడియోగ్రాఫర్‌తో మాత్రమే రికార్డు చేయించాలని, ఆ వీడియో మొత్తాన్ని సీల్డ్‌కవర్‌లో న్యాయస్థానానికి సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్న విషయం తెలిసిందే.

## ఇకపై డిజిటల్ కార్డులకు కూడా రాయితీ అవకాశం

కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు, పాస్ పోర్టు, రేషన్ కార్డు ఉన్నాయి. ఈ ఆరు కార్డుల్లో ఏదో ఒక కార్డు తమ వెంట తీసుకెళ్లడంతో పాటు బస్సుల్లో కండక్టర్ కు చూపిస్తేనే రాయితీపై టికెట్ ఇస్తున్నారు. లేకపోతే రాయితీ ఇవ్వడం లేదు. కానీ వృద్ధులు తమతో పాటు వీటిని గుర్తుపెట్టుకుని తీసుకెళ్లడం కష్టంగా మారింది.

ఈ నేపథ్యంలో సీనియర్ సిటిజన్ల నుంచి ప్రభుత్వానికి పలు వినతులు అందాయి. బస్సుల్లో ప్రస్తుతం భౌతిక రూపంలో అనుమతిస్తున్న ఆరు ఐడీ కార్డుల్ని డిజిటల్ రూపంలోనూ అనుమతించాలని వారు కోరుతున్నారు. ఈ వినతుల్ని పరిశీలించిన ప్రభుత్వం అంగీకరించింది. దీంతో ఇకపై ఈ కార్డుల్ని ఫోన్లో డిజిటల్ రూపంలో ఉన్నా అనుమతించేలా ఆదేశాలు ఇచ్చింది. అయితే ఇందులో ఆధార్ కార్డు మాత్రమే డిజిటల్ రూపంలో ఉండటంతో దాన్ని మాత్రమే అనుమతిస్తారు.

ఆర్టీసీ బస్సుల్లో ఇచ్చే టికెట్లతో పాటు ఆర్టీసీ ఓపీఆర్ఎస్ కౌంటర్లలోనూ, ఏటీబీ ఏజెంట్ల ద్వారా ఇచ్చే టికెట్లకూ ఇదే నిబంధన వర్తింప చేయాలని ఆర్టీసీ ఈడీ డీఎంలకు, సూపర్ వైజర్లకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఈ మూడు చోట్ల కూడా వృద్ధులు కేవలం ఆధార్ కార్డు ఫోన్లో చూపించి 25 శాతం రాయితీపై టికెట్లు పొందేందుకు అవకాశం లభించింది. ప్రభుత్వ నిర్ణయంపై వృద్ధులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## నగర అభివృద్ధికి బహుళ ప్రాజెక్టులతో ప్రణాళిక : జవహర్ రెడ్డి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ దేశంలో గుర్తించదగిన మహా నగరాల జాబితాలో విశాఖపట్టణం ఉంటడం గమనించాలన్నారు. పచ్చదనానికి, పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ బృహత్ ప్రణాళికను రూపొందించాలని దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడున్న వీఎంఆర్డీఏ పరిధి సుమారు 2,456 చ.కి.మీ. మేర పెరగనుంది, కావున భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని తాగునీటి ప్రాజెక్టులను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. బీచ్ కారిడార్లో భాగంగా కాపులుప్పాడ వద్ద సిగ్నేచర్ టవర్, ఆధునిక వసతులతో కూడిన కన్వెన్షన్ సెంటర్ నిర్మించాలని చెప్పారు. అలాగే ఇదే ప్రాంతంలో నేషనల్ హిస్టరీ మ్యూజియం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్టుల అభివృద్ధికి సంబంధించిన భూసేకరణలో వీలుంటే గుజరాత్ మోడల్ను అనుసరించాలన్నారు.

జల ఉద్యాన వనం, నగరంలో అంతర్గత రోడ్ల అభివద్ధికి చర్యలు తీసుకోవాలని, మంగమూరి పేట వద్ద జల క్రీడలకు సంబంధించిన పార్కు నిర్మించాలని, వినూత్న క్రీడలను పరిచయం చేయాలని పేర్కొన్నారు. కైలాసగిరి కొండపై సైన్స్ సిటీని అభివృద్ధి చేయాలని, ముడసర్లోవ పార్కుతో పాటు మిగిలిన పార్కులను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్లో భాగంగా నీటి కొలనుల రూపు మారకుండా సరిహద్దులు గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్థ చంద్రాకారంలో విశాఖ నగరాన్ని అనుసంధానించేలా రింగు రోడ్డును నిర్మించాలన్నారు. హైదరాబాద్లోని కళాభారతి మాదిరిగా స్థానిక కళావాణి ఇండోర్ స్టేడియంను సుందరీకరించాలని చెప్పారు. అర్బన్ గ్రోత్ హబ్స్లో భాగంగా ప్రపంచ మహా నగరాల సరసన విశాఖపట్టణం నగరం నిలిచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

**త్వరితగతిన మెట్రో రైలు ప్రాజెక్టు పనులు**

సమీక్షలో భాగంగా ఆయన మాట్లాడుతూ లైట్ కారిడార్, మోడరన్ కారిడార్ పేర్లతో రూపొందుతున్న మెట్రో రైలు ప్రాజెక్టును వీలైనంత త్వరగా ప్రారంభించాలని సూచించారు. నాలుగు విభాగాలుగా ప్రాజెక్టు రూపొందుతుందని మొదటి విభాగంలో స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకు, రెండోది గురుద్వార జంక్షన్ నుంచి పోస్ట్ ఆఫీస్ వరకు, మూడోది తాడిచెట్ల పాలెం నుంచి చినవాల్తేర్ వరకు, నాలుగోది కొమ్మాది నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు 76.90 కి.మీ. మేర వేయనున్నామని మెట్రో ఎండీ యూజెం రావు వివరించారు.

సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, జాయింట్ కలెక్టర్ కె. ఎస్. విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, మెట్రో ఎండీ యూజెం. రావు, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు శ్రీనివాస్, ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

ఆదివారం 24-09-2023

## ఇకపై సులభతరంగా న్యాయ భాష

మనదేశంలో అత్యధిక విద్యావంతులకు కూడా న్యాయ పరిభాషపై అవగాహన లేదు. భారత రాజ్యాంగచట్టం (ఇండియన్ పీనల్‌కోడ్) చదువు రానివారికి, సాధారణ పౌరులకు, బీదవారికి తెలుసుకోగలిగేంత దగ్గరలో లేదు. చట్టం గురించి పౌరులకు తెలియకపోయినా వారు చట్టపరిధి నుండి తప్పించుకోలేరు. చట్టప్రకారంగా ఏది న్యాయమో, ఏది అన్యాయమో, ఏది శిక్షార్హమో 90శాతం భారతీయులకు తెలియదు. ఇప్పుడు ప్రధానమంత్రి మోదీ ఈ విషయంపై దృష్టిసారించారు. ఎమర్జింగ్ ఛాలెంజెస్ ఇన్ జస్టిస్ డెలివరీ సిస్టం అనే అంతర్జాతీయ సమావేశంలో మాట్లాడుతూ వ్యాజ్యదారులకు అర్థమయ్యే భాషలో తీర్పులను ఇవ్వడానికి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఎంతో కృషిచేశారని అభినందించారు. ఆంగ్లం మరియు హిందీ భాషలలో ముద్రింపబడుతున్న న్యాయ గ్రంథాలు ప్రాంతీయ భాషల్లోకి అనువదింపబడి అవి సామాన్యులకు అందుబాటులోకి వస్తే అందరికీ న్యాయ పరిజ్ఞానం లభిస్తుందని, ఫలితంగా అమాయకంగా ప్రజలు నష్టపోరని ఆయన అభిప్రాయపడ్డారు.

మోదీ చొరవతో న్యాయం, చట్టం, హక్కులు వగైరాలకు సంబంధించిన విషయాలన్నీ గ్రామీణ స్థాయిలో పంచాయతీ గ్రంథాలయాలలో లభించిన నాడు అనవసర వ్యాజ్యాలకు తెరపడుతుంది. మనదేశంలో న్యాయం అనేది లభించడానికి, శిక్షలు పడడానికి చాలా సమయం పడుతోంది. కోర్టులకు తిరగలేక, న్యాయవాదులు కోరిన ఫీజులు చెల్లించలేక చాలామంది మధ్యవర్తిత్వానికే మొగ్గుచూపుతున్నారు. ఈ ఫలితంగా వారు తీవ్రంగా నష్టపోవలసి వస్తోంది. ప్రభుత్వ అధికారులు కూడా కోర్టులు ఇచ్చిన తీర్పులను అమలు చేసే విషయంలో చాలాసార్లు ఉదాసీన వైఖరిని ప్రదర్శిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఇలాంటి కష్టాలపై వారు తిరిగి న్యాయస్థానాలను ఆశ్రయించడం, న్యాయమూర్తులు సదరు అధికారులను మందలించడం, కొన్ని సందర్భాలలో శిక్షలు విధించడం కూడా జరుగుతోంది. సమాచార హక్కుచట్టం అమలులోకి వచ్చిన తరువాత చాలామందికి తాము కోరిన సమాచారం అందుబాటులోకి వస్తోంది. అయితే మొండివైఖరి ప్రదర్శిస్తున్న అధికారులు ఈ చట్టానికి కూడా భయపడడం లేదు. ఫిర్యాదులను సైతం లెక్కచేయడం లేదు. కమిషనర్ స్థాయికి ఫిర్యాదులు వెళ్లినప్పటికీ తగినట్లుగా చర్యలు లేకపోవడం వీరికి కలిసివస్తోంది. సమాచార హక్కుచట్టం ద్వారా పౌరులు తమ హక్కులను కూడా తెలుసుకోగలుగుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో నిర్లక్ష్యం చేయబడిన అనేక దరఖాస్తులు, సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి.

సమాచార హక్కుచట్టాన్ని అందరూ వినియోగించుకొనేలా, కావలసిన సమాచారాన్ని పొందగలిగేలా సహకరించేందుకు అన్ని ప్రాంతాలలోను సంఘాలు ఏర్పడ్డాయి. కానీ ఈ సంఘాలను నిర్వహించేందుకు వారికి ఎటువంటి ఆర్థిక వనరులు లేకపోవడం వలన వారు సమర్థవంతంగా వాటిని నిర్వహించలేకపోతున్నారు. ప్రజలు అధికారులకు ఎంతైనా లంచం ఇచ్చేందుకు సిద్ధపడతారు గాని తమకు సహకరించే వ్యక్తులకు ఉపకరించడంలో మాత్రం ముందుకురారు. ఈ కారణంగా వారు ఎంతో విలువైన సహకారాన్ని కోల్పోతున్నారు.

కోర్టుల ద్వారా కొందరిని భయపెట్టి, నోటీసులు పంపి, ఇతరత్రా ప్రయోజనాలు పొందేవారు కూడా సమాజంలో చాలామందే ఉన్నారు. తాడూ బొంగరంలేని చక్రభ్రమణంలా వీరు ఎటువంటి ఆధారాలు లేకపోయినప్పటికీ కొన్ని హక్కులను సృష్టించుకొని అడ్డగోలుగా న్యాయస్థానాలను ఆశ్రయిస్తూ ఉంటారు. వీరికి తగినట్లుగానే కొంతమంది న్యాయవాదులు అది తప్పు అని తెలిసీ వారిని ప్రోత్సహిస్తూ ఉంటారు. అవతలివారిని ఇబ్బందిపెట్టడం వీరి స్వభావంగా మనం భావించవచ్చు. ప్రతీ విషయానికి కోర్టులను ఆశ్రయించడం, తమకు గిట్టనివారిని బాధించడం చేసేవారిని ఆంగ్లంలో పిటీషన్ మాంగర్స్ అంటారు. ఇటువంటి వ్యక్తులు గ్రామానికి ఒక్కడు ఉన్నప్పటికీ మొత్తం అందరిని హడలెత్తిస్తూ ఉంటారు. న్యాయవాదుల కంటే కూడా వీరు న్యాయ శాస్త్రాన్ని కొంచెం ఎక్కువగా వంటపట్టించుకుంటారు. రకరకాల తీర్పులను చదివి ఏ మార్గంలో వెళితే విజయం సాధించవచ్చో అవగాహన కల్గించుకుంటారు. బాధితులకు సహాయం చేసే నెపంతో తమ జీవనాధారాన్ని ఏర్పాటు చేసుకుంటారు. న్యాయవాదుల వద్ద కూడా ప్రత్యేక ఆదాయ వనరులను కూడగట్టుకుంటారు. కేసు గెలిచినా, ఓడినా వీరికి మాత్రం ఎటువంటి నష్టమూ ఉండదు.

గ్రామాలలో కేసులు ఎంత వింతగా ఉంటాయంటే, ఒకాయన సైకిల్‌పై వెళ్తుంటే ఎదురుగా ఎడ్లబండి వస్తుంది. ఎడ్లు మీదకు వస్తాయనే భయంతో సదరు వ్యక్తి సైకిల్ దిగి జాగ్రత్తగా ఒక పక్కన నిలబడి బండివెళ్లిన తరువాత తిరిగి బయల్దేర్తారు. ఇది పద్ధతైన వారి వ్యవహారం. మరోరకం వ్యక్తి సైకిల్ దిగకుండా బండి దగ్గరకు వచ్చేసరికి భయపడి సైకిల్‌ను రోడ్డు కిందకు దింపి అక్కడ కిందపడి, బండి యజమానిపై పోలీస్ ఫిర్యాదు, అనంతరం కోర్టులో దావా కూడా చేస్తారు. ఇలాంటి కేసులు గ్రామాలలో చాలానే ఉంటాయి. లండన్‌లో ఒక టైలరు తన దుకాణంలో పని చేసుకుంటుంటే పక్కనే ఉన్న హోటల్ నుండి మధురమైన వాసనలు వస్తుంటాయి. టైలరు తన భోజనం సమయంలో సరదాగా సదరు వాసనలను ఒడిసిపట్టినట్లుగాను, ఆ పదార్థాలను భుజించినట్లుగాను భావించి సంతృప్తి పడుతూ ఉంటాడు. ఈ విషయాన్ని గమనించిన హోటల్ మేనేజర్ తన అసిస్టెంట్‌ను పిలిచి టైలరుకు ఒక బిల్లు పంపి చెల్లించవలసిందిగా కోరతాడు. అవాక్కైన టైలర్ తాను ఏమీ తినలేదని, బిల్లు చెల్లించనని చెబుతాడు. హోటల్ మేనేజర్ కోర్టుకు వెళ్తాడు. న్యాయమూర్తి టైలరును పిలిచి హోటల్ మేనేజర్ ఆరోపిస్తున్నట్లుగా వారి పదార్థాల రుచుల వాసనలను ఆస్వాదించావా ? అని ప్రశ్నిస్తారు. అయోమయంలో పడిన టైలర్ రెండు జేబుల్లోనూ చేతులు పెట్టుకొని జేబులోని చిల్లర నాణాలను శబ్దం చేస్తూ ఉంటాడు. న్యాయమూర్తికి కోపం వస్తుంది. నేను నిన్ను ప్రశ్నిస్తుంటే నువ్వు జవాబు ఇవ్వకుండా చిల్లర నాణాలతో శబ్దం చేస్తున్నావేమిటి? అని ప్రశ్నిస్తాడు. తమకు నాణాలను శబ్దం వినిపించిందా అని టైలర్ న్యాయమూర్తిని ప్రశ్నిస్తాడు. అవునంటారు న్యాయమూర్తి. అది శబ్దం కాదు జడ్జిగారు. నేను చూసిన వాసనలకు నాణముల శబ్దం ద్వారా బిల్లు చెల్లిస్తున్నాను అంటాడు టైలర్. ఇటువంటి మహా తెలివైనవాళ్లు కూడా మన మధ్య చాలామందే ఉన్నారు. న్యాయపరిభాష స్థానిక భాషల్లోకి అనువదించబడి సామాన్యుడికి ఉచితంగా చదువుకునేందుకు అందుబాటులోకి వస్తే న్యాయం వెల్లివిరుస్తుంది.

# డిఆర్ఎం కప్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్-వాల్టెయిర్ ఆధ్వర్యంలో 4వ డిఆర్ఎం కప్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ విశాఖపట్నంలోని రైల్వే స్టేడియంలోని రైల్వే స్విమ్మింగ్ పూల్‌లో ఈరోజు ప్రారంభమైంది. శనివారం ప్రెసిడెంట్ ECoRWWO మంజుశ్రీ ప్రసాద్ సమక్షంలో డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ ఛాంపియన్‌షిప్‌ను ప్రారంభించారు. స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీ ప్రవీణ్ కుమార్ భాటి, జాయింట్ స్పోర్ట్స్ ఆఫీసర్ బి అవినాష్, జనరల్ సెక్రటరీ శ్రీరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

4వ డిఆర్ఎం కప్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ కోసం 170 మందికి పైగా పాల్గొనేవారు నమోదు చేసుకున్నారు. ఈరోజు 5 వయస్కులు 50 మీటర్ల ఫ్రీ స్టైల్, బ్యాక్ స్ట్రోక్ యొక్క పార్ట్ 20 ఈవెంట్‌లలో పాల్గొన్నారు.

50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో కింది వారు 1వ స్థానంలో నిలిచారు

గ్రూప్-ఓపెన్ నుండి: బాలురు - ఎన్ సాయి సంపత్ రెడ్డి

గ్రూప్-II 12-14 సంవత్సరాలు- బాలురు: దుర్గా అభినవ్ సాయి

10-11 సంవత్సరాల వయస్సు వారికి గ్రూప్-III- బాలురు: యు సందీప్ బీ బాలికలు: ధృతి

గ్రూప్-IV 8-9 సంవత్సరాల వయస్సు - బాలురు -మువ్వల లక్షిక్ నారాయణ్‌బీ అమ్మాయి-కుర్మీ ప్రేరణ 50 మీటర్ల ఉచిత శైలిలో గ్రూప్-ఓపెన్ నుండి బాలురు - ఎన్ సాయి సంపత్ రెడ్డి బాలురకు గ్రూప్ I: ఎం సాయి కిషోర్.

గ్రూప్-II 12-14 సంవత్సరాలు- బాలురు: కె కార్తీక్ బీ బాలికలు: పి. రేష్మశ్రీ.

10-11 సంవత్సరాల వయస్సు వారికి గ్రూప్-III- బాలురు: జి ప్రియేష్ నాయుడు బీ బాలికలు: వి. ధృతి

8-9 సంవత్సరాల వయస్సు వారికి గ్రూప్-IVబాలురు-వైష్ణవ్ బీ అమ్మాయి-ఎంఎస్ ప్రగతి.

ఎస్.సాయి సంపత్ రెడ్డి 50 మీటర్ల ఫ్రీస్టైల్ మరియు బ్యాక్ స్ట్రోక్‌లో నేషనల్ గేమ్స్ ప్లేయర్ మరియు ఖేలో ఇండియా, సీనియర్ నేషనల్, యూనివర్శిటీ స్థాయిలో పాల్గొనే ఓపెన్ గ్రూప్‌లో మొదటి స్థానంలో నిలిచాడు. కాగా ఈగల. పార్థచిన్న యాదవ్ ఫ్రీస్టైల్‌లో 50 మీటర్లు, ఓపెన్ గ్రూప్‌లో బ్యాక్‌స్ట్రోక్‌లో రెండో స్థానంలో నిలిచాడు.

50మీటర్ల బ్యాక్ స్ట్రోక్ డిఆర్ఎం కప్ స్విమ్మింగ్ పోటీలో గ్రూప్-IIలో బంగారు పతకం సాధించిన అభినవ్‌ను డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్ అభినందించారు.

# అయ్య బాబోయ్.. ఒకేచోట నాలుగు కొండచిలువలు.

వాటి పిల్లలతో సహా ఏం చేశారో తెలుసా..?



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పాములంటే దాదాపు అందరూ భయంతో పరుగులు పెడతారు.. సడెన్‌గా పాము కనిపిస్తే అంతే సంగతులు.. ఫీజులు ఎగిరిపోతాయ్.. అలాంటిది ఒకేసారి.. ఒకేచోట కొండచిలువల ఫ్యామిలీ కనిపిస్తే.. ఎలా ఉంటుందో ఊహించుకోండి అసలు నోటి వెంట మాట కూడా రాదు..పై ప్రాణాలు పైనే పోతాయి చాలా మందికి. ఇప్పుడు ఈ పాముల గొలేంటి అనుకుంటున్నారా..? కానీ, ఇక్కడ నిజంగానే నాలుగు భారీ కొండచిలువలు, వాటి పిల్లలు కూడా కనిపించాయి. ఈ కొండ చిలువలు ప్రత్యక్షమైంది మరెక్కడో కాదు.. విశాఖ నగరం నడిబొడ్డున పట్టుకున్నవే. ఇవన్నీ ఇటీవల నెల లోపు పట్టుబడ్డవే. ఒక ఇంట్లో కోడి పిల్లలు ఉన్న గంప కింద దూరి వాటిని తింటూ పట్టుబడ్డ కొండ చిలువ ఒకటైతే, చేపల వలలో ఒకటి, ఇంకోటి కొండ దిగువ న ఉన్న ఇళ్లలోకి దూరిన పాము. ఇలా విశాఖ లో ఎక్కడ పాము కనిపించినా ముందుగా గుర్తొచ్చే పేరు కిరణ్. ప్రస్తుతం అతని ఇంటిపేరు స్నేక్ క్యాచర్ కిరణ్.

విశాఖకు చెందిన కిరణ్ పాములు పట్టడంలో నైపుణ్యుడు. విశాఖ నగరంలో కనిపించే చిన్న, పెద్ద ఏ సర్పాలనైనా అట్టే చాకచక్యంగా పట్టేస్తుంటాడని కిరణ్ కు పేరుంది. ఆ తర్వాత వాటిని అడవుల్లో వదిలేస్తుంటారు. అలానే ఇటీవల నగరంలో వివిధ ప్రాంతాల్లో పట్టుకున్న ఈ నాలుగు భారీ కొండచిలువలను శుక్రవారం స్టీల్ ప్లాంట్ కు, పరవాడ కు మధ్యనున్న ప్రాంతంలో వదిలేశారు. వాటిని వదిలే సందర్భంగా చిత్రీకరించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ గా మారాయి.

**విశాఖ లో కింగ్ కోబ్రా, కొండచిలువ సంచారం ఎక్కువ**

విశాఖపట్నం తూర్పు కనుమలకి బంగాళాఖాతానికి మధ్యలో ఉంటుంది. తూర్పు కనుమల పర్వత శ్రేణి విస్తృతంగా విశాఖ నగరం మధ్యలోనే ఉండడం వల్ల ఎత్తైన కొండలు వాటిలో దట్టమైన అడవులు ఉంటాయి. ఒకరకంగా చెప్పాలంటే ఆ ఎత్తైన కొండలు, దట్టమైన అడవులు, సముద్రం మధ్య విశాఖ నగరం ఉంటుంది. దీంతో అడవుల్లో ఉండే సర్ప జాలం ఎక్కువగా జనజీవన స్రవంతిలోకి నిరంతరం వస్తూ ఉంటాయి. వీటికి తోడు కొండ దిగువ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున ఇల్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్న కుటుంబాలు విశాఖలో అనేక ఉంటాయి. వాటితో పాటు లగ్జరీ విల్లాస్ లాంటివి కూడా కొండవాలు ప్రాంతాల్లో ఉంటుంటాయి. సో ఇట్లాంటి ప్రాంతాల్లోకి వచ్చే పాములను పట్టడానికి స్నేక్ క్యాచర్ కిరణ్ తో పాటు ఇటీవల కాలంలో దానిపై ఆసక్తి పెంచుకున్న పలువురు అందుకు మేము కూడా సిద్ధంగా ఉన్నామంటూ వాళ్ళ నెంబర్ ఇచ్చే ప్రయత్నం చేస్తుండటం విశేషం. అదే సమయంలో విశాఖలో కొండ ప్రాంతాలు ఎక్కువ కాబట్టి వాటిలో ఉన్న అటవీ ప్రాంతాల్లో నుంచి జెర్రీ పోతులు, కింగ్ కోబ్రా, కొండ చిలువ లు కూడా ఎక్కువగా సంచరిస్తూ ఉంటాయి. వీటివల్ల కొంత ఆందోళన చెందుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పెను ప్రమాదాలు చోటు చేసుకోవడంతో ప్రజలు కొంతమేరకు ఊపిరి పీల్చుకుంటున్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డిగ్రీ కళాశాల, హుకుంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం పాడేరు డిగ్రీ కళాశాల, హుకుంపేట జూనియర్ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పిలుపుమేరకు సేవ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం పురస్కరించుకొని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సభ్యులు మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు స్వచ్ఛందంగా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రజల నుండి రక్తదానం చేసేందుకు యువకులు ఉత్సాహవంతులు ముందుకు రావాలని కోరారు. జిల్లా కేంద్రంలో రక్తము నిలువలను పెంచేందుకు బ్లడ్ బ్యాంక్ నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తీవ్రంగా కృషి చేస్తున్నారని ప్రజలందరూ గమనించి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రజా సంఘాలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువతి యువకులు, ఉద్యోగులు, ప్రజలు తమకు సహకరించాలని బ్లడ్ క్యాంపులు ఎక్కడ నిర్వహించినా రెడ్ క్రాస్ సొసైటీ వచ్చి సేవలందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఐటిడిఏ పిఓ కృషితో జిల్లా కేంద్రంలో బ్లడ్ బ్యాంక్ నిర్వహణ జరుగుతుందని ఎంతో ప్రయాసతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ప్రజలందరూ గమనించి రక్తదానం చేసేందుకు అవగాహన కలిగి ముందుకు రావాలని కోరారు. అంతకముందు రక్తదాన శిబిరాన్ని డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రధాన చార్యులు డా.వనుము చిట్టబ్బాయి, హుకుంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రధాన చార్యులు కొట్టగుల్లి సింహాచలం నాయుడు ప్రారంభించారు. పాడేరు డిగ్రీ కళాశాలలో సిబ్బంది విద్యార్థులు 19 మంది రక్తదానం చేశారు. హుకుంపేట ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎన్ఎస్ఎస్ కళాశాల సిబ్బంది, బీజేవై నాయకులు 11మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రూపకళ,వైజాగ్ డాక్టర్ బి వి వి ప్రసాద్, జిల్లా కోఆర్డినేటర్ లోహితస్, స్థానిక సభ్యులు సూర్యారావు, జయలక్ష్మి, గౌరీ శంకర్, బ్లడ్ బ్యాంక్ పాడేరు- విశాఖపట్నం రెడ్ క్రాస్ సిబ్బంది కళాశాల ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మసీదు కమిటీ కార్యదర్శి ఖండన

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ఆగస్టు 30వ తేదీ విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక 3వ పేజీలో ప్రచురితమైన 'వక్ఫ్‌బోర్డు నియమ నిబంధనలతోనే షాపులను కేటాయింపు జరగాలి' అనే వార్తను యలమంచిలి దిమిలి రోడ్డులో గల మస్‌జిద్-ఈద్‌గా- ఖబరస్తాన్ మేనేజింగ్ కమిటీ జనరల్ సెక్రటరీ ఒక న్యాయవాద నోటీసు ద్వారా ఖండించారు. ఆగస్టు 29వ తేదీన షేక్ అమీర్‌వల్లి అనే మహమ్మదీయుడు తాను జామియా మసీదు కమిటీలో సభ్యుడు కానప్పటికీ ఎండీ హుస్సేన్ భాషా, షేక్ మదీనా, ఇమ్రాన్, ఎండీ జిలానీ, బషీర్, మున్నా, సయ్యద్ అబ్దుల్ నజీర్ మరియు తోసిఫ్‌లతో కలిసి మసీదు ప్రాంగణంలోనే పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారని, ఆ సమావేశంలో మసీదు కమిటీ దుకాణాలను కేటాయించే విషయంలో అన్యాయం చేస్తున్నట్లు, వక్ఫ్‌బోర్డు ద్వారా మాత్రమే దుకాణాలు కేటాయింపు జరగాలని వారు పత్రికా విలేఖరులకు తెలియజేయగా 30వ తేదీన ఆ వార్త ప్రచురితమైందని, వార్తను ప్రచురించే ముందు విలేఖరులు మసీదు మేనేజింగ్ కమిటీని సంప్రదించి వాస్తవాలు తెలుసుకోకుండా అబద్ధపు ఆరోపణలను ప్రచురించడం వల్ల మసీదు గౌరవానికి భంగం కలిగిందని ఆయన ఆరోపించారు. మసీదు వంటి ప్రార్థనా మందిరంలో పత్రికా సమావేశాలు, రాజకీయ సమావేశాలు నిషేధమని, అయినప్పటికీ పైన పేర్కొన్న వ్యక్తులు అక్కడ సమావేశాన్ని 29వ తేదీ సాయంత్రం 4 గంటలకు నిర్వహించారని ఆరోపించారు. పాత్రికేయుల సమావేశం నిర్వహించేందుకు పైన పేర్కొనబడిన వ్యక్తులకు ఎటువంటి అధికారం లేదని వారు చట్టవ్యతిరేకమైన పనిని నిర్వహించారని, వారు ఆరోపించినట్లుగా దుకాణం ఖాళీ అవ్వడం, అది తనకు కావాలని షేక్ అజ్మీర్ వల్లి తమను కోరడం, వక్ఫ్‌బోర్డును సంప్రదించవలసిందిగా తాము చెప్పినట్లు వచ్చిన వార్తను ఆయన ఖండించారు.

# వైజాగ్ ఓపెన్ 2023లో ప్రత్యర్థులను అధిగమించిన శ్రీలంకకు చెందిన ఎన్.తంగరాజా

ముగిసిన చివరి రౌండ్ 66

బహుమతి ఫొటో శీర్షిక




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఛాంపియన్ ఎస్ తంగరాజా (కుడి నుండి 2వ) శ్రీ కె నుండి ట్రోఫీని అందుకున్నాడు. ఎస్ జవహర్ రెడ్డి, ఐఏఎస్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ (4వ ఎడమ నుండి) శ్రీలంక ఎన్. తంగరాజా తన ప్రత్యర్థులందరినీ రూ. రూ. 1 కోటి విలువైన ప్రారంభ వైజాగ్ ఓపెన్ మరియు అతని నాల్గవ టాటా స్టీల్ పిజిటిఐ టైటిల్ కోసం ఐదు సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణను ముగించాడు.

# నీకు నచ్చినట్లు నువ్వు బ్రతికే స్వేచ్ఛ హిందూ ధర్మం లోనే ఉంటుంది




**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** రాంబిల్లి మండలం కొత్తపట్నంలో సమరసతా సేవా ఫౌండేషన్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఇంటింటా ధర్మప్రచారాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు మాట్లాడుతూ నేను హిందువును కాను,ఫలానా వేరే మతంవాడిని అనుకున్న రోజున నువ్వు ఎలాంటి దుస్తులు ధరించాలో, ఆ మతమే నిర్ణయిస్తుందని,లుంగి ధరించాలని చెప్పటమేకాదు, లుంగీని కట్టుకోవటం కాక, తొడుక్కోవాలనీ నిర్దేశిస్తుందన్నారు. నువ్వు ఏమి తినాలో నిర్దేశిస్తుంది. నేను శాకాహారిగా ఉంటాను అంటే కుదరదంటూ మాంసం తినాల్సిందేనని,దేవుడిని ఈ పేరుతోనే, ఈ పద్ధతిలోనే , ఈ చర్చికి వచ్చే ప్రార్థించాలి అంటే ఎదురు చెప్పకుండా అనుసరించాల్సిందేనన్నారు. అలాంటప్పుడు నాకు ఇంత స్వేచ్ఛ ఉన్న హిందూ సమాజాన్ని , తెలిసి తెలిసి నేను ఎందుకు వదులుకోవాలని ఆలోచించాలన్నారు..ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, మండల కన్వీనర్ సూరాడ నూకరాజు, కో కన్వీనర్ చింతకాయల గగన్ కుమార్, బలరాం,కుటుంబ ప్రమోద్ ప్రముఖ్ కొరివి నందిని తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

ప్రతులకు, ప్రకటనలకు

సెల్: 9393949345, 8247526179

# ఉసిరికాయను తేనెలో నానబెట్టి తింటే బరువు తగ్గడంతో పాటు మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు





ఉసిరికాయ ఆరోగ్యానికి చాలా మంచిది, ఇందులోని మొత్తం పోషకాలు ఆరోగ్యానికి చాలా మంచిది. ఉసిరి కాయను ఉప్పు అద్దుకుని తింటారు, కానీ తేనెతో ఉసిరికాయ? దీని వల్ల కలిగే లాభాలేంటో తెలుసా? బరువు తగ్గడంతో పాటు కలిగే మరిన్ని ప్రయోజనాలను తెలుసుకుందాం:

**తేనెలో ఉసిరికాయని ఎలా ఉపయోగించాలి?**

ఉసిరికాయ పచ్చిగా తింటే చాలా లాభదాయకం, కానీ కొందరికి పచ్చిగా తినడం కష్టం, అందుకే ఉప్పులో అద్దుకుని తింటారు, కానీ ఉప్పు ఎక్కువగా తినడం ఆరోగ్యానికి మంచిది కాదు, కాబట్టి తేనెలో తింటే మంచిది. తేనెలో వేస్తే ఎక్కువ కాలం ఉంటుంది. అలాగే ఈ ఉసిరికాయ తినడానికి చాలా రుచిగా ఉంటుంది.

**దీన్ని తినడం వల్ల ఈ ముఖ్యమైన ప్రయోజనాలు లభిస్తాయి**

**రోగనిరోధక శక్తిని పెరుగుతుంది**

ఉసిరికాయ మరియు తేనె చాలా మంచివి. తేనెలో ఊరించిన ఉసిరికాయ తినడం వల్ల విటమిన్ సి లభిస్తుంది మరియు తేనెలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది బ్యాక్టీరియా మరియు జెర్మ్స్ నుండి రక్షణను అందిస్తుంది.

**శరీరంలోని మలినాలను తొలగించడంలో సహాయపడుతుంది**

శరీరంలోని మలినాలను తొలగించడంలో ఇది చాలా సహాయపడుతుంది. శరీరంలో మలినాలు ఉంటే, అది వ్యాధులు మరియు క్యాన్సర్ కణాలకు కారణమవుతుంది. అదే శరీరంలోని మలినాలు తొలగిపోతే శరీరం ఆరోగ్యం పెరిగి రోగాలు తగ్గుతాయి.

**జీర్ణక్రియకు మంచిది**

తేనెలో ఊరించిన ఉసిరికాయ శరీరానికి పోషకాలను గ్రహించి మంచి జీర్ణక్రియను నిర్వహించడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మంచి జీర్ణక్రియ మొత్తం ఆరోగ్యానికి దారితీస్తుంది. తేనెలో జీడిపప్పు మంచి పొట్ట ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది.

**గుండె ఆరోగ్యానికి మంచిది**

ఉసిరికాయ మరియు తేనె కలయిక గుండె ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గడం గుండె ఆరోగ్యానికి చాలా మంచిది.

**చర్మ కాంతిని పెంచుతుంది**

తేనె మరియు గూస్బెర్రీ కాంబినేషన్ చర్మం యొక్క మెరుపును పెంచడంలో కూడా సహాయపడుతుంది. వీటిలో ఉండే విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది, తద్వారా చర్మంలో యవ్వనాన్ని కాపాడుతుంది. అంతే కాకుండా, అనేక రకాల చర్మ సమస్యలను దూరం చేయడంలో కూడా ఇది చాలా సహాయపడుతుంది.

**శ్వాస సమస్యలు ఉన్నవారికి ఉత్తమం**

శ్వాస సమస్యలను తగ్గించడానికి లేదా నియంత్రించడానికి శ్వాస సమస్యలు ఉన్నవారు దీనిని ఉపయోగించవచ్చు.

**బరువు తగ్గడంలో సహాయపడవచ్చు**

బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి ఇది మంచిది. మీరు స్నాక్స్ తినాలనుకున్నప్పుడు, అది రుచిగా ఉంటుంది మరియు ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది.

# తెల్ల జుట్టును వదిలించుకోవడానికి ఉసిరి, మెంతి, కరివేపాకుతో పాటు వీటిని కూడా ప్రయత్నించండి





మనలో ఏ ఒక్కరూ కోరుకోని మరియు అంగీకరించలేని ఏకైక విషయం వృద్ధాప్యం. ఇది ప్రతి సంవత్సరం మాత్రమే పాతది అవుతుంది. దానిని అంగీకరించే మన మనస్సు మాత్రమే దానిని అంగీకరించడానికి వెనుకాడుతుంది. పుట్టినప్పటి నుంచి చనిపోయే వరకు అందంగా కనిపించాలని కోరుకోవడం మానవ సహజం. నేటి కలుషిత వాతావరణం వల్ల చాలా మందికి చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోతుంది.

వయస్సు పైబడినప్పుడు తెల్ల జుట్టు ఆమోద యోగ్యమైనది. అంటే చిన్న వయసులో వస్తే ఎవరైనా కచ్చితంగా ఒప్పుకోరు. ఈ గ్రే హెయిర్ సమస్య అందాన్ని పాడుచేయడమే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసి ఒత్తిడిని కలిగిస్తుంది.

ఒక వ్యక్తి 25 ఏళ్లలోపు నెరిసిన జుట్టును అభివృద్ధి చేస్తే, దానిని ప్రీమెచ్యూర్ గ్రే హెయిర్ అంటారు. ఇదే జరిగితే, అది విటమిన్ బి12 లోపం లేదా ఇనుము లోపం వల్ల కావచ్చు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ప్రొటీన్, రాగి మరియు ఇతర ముఖ్యమైన విటమిన్ల లోపం కూడా మొటిమలకు కారణం కావచ్చు.

**తెల్ల జుట్టు సమస్యను ఎలా ఎదుర్కోవాలి?**

తెల్ల జుట్టును నివారించడానికి ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే మార్గం. ఆహారంలో ఆకుపచ్చని కూరగాయలు, ఆకుకూరలు, పెరుగు మరియు పండ్లు చేర్చండి. అటువంటి ఆరోగ్యకరమైన ఆహారం మరియు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల జుట్టు నెరసిపోకుండా మరియు బలోపేతం అవుతుంది.

**తెల్ల జుట్టు బాధితులు ఏమి చేస్తారు, మీరు అడుగుతారు?** అలాంటి వారికి కొన్ని సింపుల్ హోం రెమెడీస్ ఉన్నాయి. కేవలం బ్యూటీ సెలూన్‌లకు వెళ్లి కలరింగ్ చేయడం, డై కట్టుకోవడం, హెయిర్ మాస్క్ లు వేసుకోవడం వంటివి చేయకండి. ఇక్కడ, మీరు ఇంట్లోనే చేయగలిగే సాధారణ జుట్టు సంరక్షణ పద్ధతులను ప్రయత్నించండి. ఇవి ఖచ్చితంగా పనిచేస్తాయి...

**ఉసిరి మరియు మెంతితో హెయిర్ మాస్క్**

దుకాణాల్లో సులభంగా లభించే ఉసిరికాయ పొడిని తీసుకోండి. కొంచెం మెంతిపొడిని గ్రైండ్ చేయండి. ఈ 2 పౌడర్‌లను నీటితో కలిపి పేస్ట్‌లా చేయండి. రాత్రి పడుకునే ముందు దీన్ని మీ జుట్టుకు పట్టించి రాత్రంతా అలాగే ఉంచండి. ఉదయాన్నే తేలికపాటి షాంపూతో మీ జుట్టును కడగాలి. ఉసిరికాయలో సమృద్ధిగా ఉండే విటమిన్ సి మరియు మెంతికూరలోని వివిధ పోషకాలు జుట్టు నాణ్యతను మెరుగుపరుస్తాయి. ఈ రెండూ కలిసి, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి మరియు తెల్ల జుట్టును నివారిస్తాయి.

**కరివేపాకు మరియు కొబ్బరి నూనె**

కొంచెం కొబ్బరి నూనెను తీసుకుని, కొన్ని కరివేపాకు వేసి మరిగించాలి. నూనె వేసి ఆకులు నల్లబడే వరకు మరిగించాలి. తరువాత, నూనెను చల్లబరచండి, ఫిల్టర్ చేసి ఉంచండి. తయారు చేసిన ఈ నూనెను మీ తలకు పట్టించి బాగా మసాజ్ చేసి రాత్రంతా నాననివ్వండి. మరుసటి రోజు ఉదయం లేచి తేలికపాటి షాంపూతో మీ తలను కడగాలి. ప్రతిసారీ తలస్నానం చేసే ముందు మొదటి రాత్రి ఈ నూనెను మీ తలకు రాసుకుని, మరుసటి రోజు తలస్నానం చేయాలని గుర్తుంచుకోండి. కరివేపాకులోని విటమిన్ బి హెయిర్ ఫోలికల్స్ నుండి మెలమైన్‌ను తొలగించడంలో సహాయపడుతుంది మరియు తెల్ల జుట్టును తిప్పికొడుతుంది.

**బ్లాక్ టీ:** ఒక టంబ్లర్ నీటిలో, 3 టేబుల్ స్పూన్ల బ్లాక్ టీ ఆకులను జోడించండి. అలాగే, ఒక టీస్పూన్ ఉప్పు కలపండి. ఒక టంబ్లర్ నీటిని సగం టంబ్లర్ వరకు తగ్గించే వరకు మరిగించండి. తరువాత, దానిని ఫిల్టర్ చేసి చల్లగా ఉంచండి. ఈ తయారుచేసిన మిశ్రమాన్ని తలస్నానం చేసిన తర్వాత జుట్టుకు పట్టించాలి. ఇది ఎలాంటి రసాయనాలు లేని సహజమైన హెయిర్ డై. ఈ బ్లాక్ టీని ఉపయోగించడం ద్వారా మీరు మృదువైన జుట్టును కూడా పొందవచ్చు.

**బాదం నూనె మరియు నిమ్మరసం:** బాదం నూనె మరియు నిమ్మరసం 2:3 నిష్పత్తిలో కలపండి. ఈ మిశ్రమాన్ని జుట్టు మూలాలపై అప్లై చేసి బాగా మసాజ్ చేయాలి. 30 నిమిషాల తర్వాత, తేలికపాటి షాంపూతో మీ తలను కడగాలి. విటమిన్ ఇ పుష్కలంగా ఉండే బాదం నూనె మూలాలకు పోషణనిస్తుంది మరియు అకాల తెల్ల జుట్టును నివారిస్తుంది. విటమిన్ సి పుష్కలంగా ఉండే నిమ్మరసం జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

**సహజ హెన్నా మరియు కాఫీ మిక్స్:** సహజమైన హెయిర్ కలరింగ్ హెన్నా. నాణ్యమైన కెమికల్ ఫ్రీ హెన్నాను ఎంచుకుని ఉపయోగించడం చాలా ముఖ్యం. ఎందుకంటే షాపుల్లో రసాయనాలతో కూడిన గోరింటాకు కూడా ఉంటుంది. ఉపయోగించాల్సిన పదార్థాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. హెన్నా మరియు కాఫీని ఉపయోగించడం ద్వారా మీరు నెరిసిన జుట్టును సులభంగా వదిలించుకోవచ్చు. 2-3 కప్పుల నీటిలో కొంచెం కాఫీ పొడి వేసి మరిగించాలి. తరువాత, మిశ్రమాన్ని చల్లబరచండి. అలాగే హెన్నా పౌడర్ వేసి పేస్ట్ లా కలపాలి. ఈ మిశ్రమాన్ని కొన్ని గంటలపాటు నాననివ్వాలి. తరువాత, ఒక టేబుల్ స్పూన్ గూస్బెర్రీ ఆయిల్ / బాదం నూనె / కొబ్బరి నూనె / ఆవాల నూనె కలపండి మరియు మీ జుట్టుకు అప్లై చేయండి. ఒక గంట తర్వాత, తేలికపాటి షాంపూని ఉపయోగించి శుభ్రం చేసుకోండి. ఈ కలయిక తెల్ల జుట్టును తగ్గించడంలో సహాయపడుతుంది మరియు మృదువైన జుట్టును పొందడంలో సహాయపడుతుంది.

# గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ గల పండ్లు..!






21 వ శతాబ్దపు కాలంలో వేగవంతమైన జీవన శైలి వలన అనేక ఆరోగ్య సమస్యలు కలుగుతున్నాయి. ప్రస్తుత కాలంలో ప్రపంచవ్యాప్తంగా మధుమేహం ఒక ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యగా మారింది. ఈ పరిస్థితిలో శరీరంలోని క్లోమ గ్రంథి గ్లూకోస్ స్థాయిని నిర్వహించే ఇన్సులిన్ ని ఉత్పత్తి చేయవు.. లేదా శరీరంలోని కణాలు ఇన్సులిన్ కి స్పందించవు. కానీ బ్లడ్ షుగర్ ని నియంత్రించడానికి కొన్ని విధానాలు ఉన్నాయి. సరైన మందులు మరియు జీవన శైలిని పాటించటం ద్వారా మధుమేహులు వారి వ్యాధిని తగ్గించుకోవచ్చు. కొన్ని రకాల పండ్లు తినటం ద్వారా మధుమేహ వ్యాధి స్థాయిని తగ్గిస్తాయి.

**డయాబెటిస్ రోగులు తినవలసిన 5 పండ్లు**

**నారింజ..** నారింజ ఒక సిట్రస్ ఫ్రూట్. సిట్రస్ పండ్లు మధుమేహం వ్యాధి గ్రస్తులకు ఎంతగానో ఉపయోగపడతాయి. ముఖ్యంగా నారింజ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ని కలిగి ఉంటుంది. ఇవి మధుమేహ రోగులకు ఉపయోగకరం. నారింజలో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్ యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైబర్ కూడా ఎక్కువగా ఉన్నాయి.

**నేరేడు పండ్లు..** మధుమేహ వ్యాధిగ్రస్తులకు నేరేడు పండ్లు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ బి మరియు విటమిన్ డి వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి బ్లడ్ షుగర్ పెరిగే స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి.

**గ్రీన్ యాపిల్..** మధుమేహులకు గ్రీన్ యాపిల్ ఒక సూపర్ ఫుడ్ అని చెప్పవచ్చు. గ్రీన్ యాపిల్ లో కరిగే ఫైబర్, నియాసిన్, జింక్, ఐరన్ మరియు ఇతర మినరల్స్ ఎక్కువగా ఉంటాయి. ఈ మూలకాలాన్ని రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఉపయోగపడతాయి. రెడ్ యాపిల్ లో చక్కర స్థాయిలు అధికంగా ఉంటాయి. వీటితో పోలిస్తే గ్రీన్ యాపిల్ లో చక్కర శాతం చాలా ఉంటుంది.

**జామ పండు..** జామ పండులో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. అంతేకాకుండా జామపండ్లలో సోడియం కూడా తక్కువగా ఉంటుంది. పొటాషియం ఎక్కువగా ఉంటుంది. మధుమేహ వ్యాధి గల వారికి పొటాషియం చాలా ముఖ్యం. నారింజతో పోలిస్తే జామపండులో నాలుగు రెట్లు ఎక్కువగా విటమిన్ సి ఉంటుంది.

**పియర్..** పియర్ లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, కాబట్టి ఇది రక్తంలో చక్కెర స్థాయిని తొందరగా పెరగడాన్ని అనుమతించదు. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఈ, విటమిన్ బి1 , విటమిన్ B2, విటమిన్ B 3 మరియు విటమిన్ బి9 పుష్కలంగా ఉన్నాయి. పియర్ లో పొటాషియం, కాల్షియం మరియు జింక్ కూడా పుష్కలంగా ఉంటాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు కెరోటినాయిడ్స్ కూడా ఉంటాయి.

# వణికే చలిలో రోజ్ మసాలా ఛాయ్ తాగితే ఉంటుంది



వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. వర్షాలు కురుస్తుండడంతో వెదర్ చల్లగా మారిపోయింది. ఇక వచ్చేది కూడా చలి కాలమే. మరో నెల రోజులు గడిస్తే చలి తీవ్రత మరింత పెరుగుతుంది. అయితే గజగజ వణికే చలిలో గరగరం చాయ్ తాగితే ఆ కిక్కే వేరు అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఎంతటి చలి అయినా సరే ఒక కప్పు టీ తాగితే శరీరం ఒక్కసారిగా హీటెక్కుతుంది.

అయితే ఎప్పుడూ తాగే టీ తాగితే స్పెషల్ ఏముటుంది చెప్పండి. చలికి చెక్ పెట్టేందుకు స్పెషల్ టీ అయితే మరింత బాగుంటుంది. అయితే ఆ టీ కేవలం రుచి మాత్రమే కాకుండా, ఆరోగ్యాన్ని మెరుగుపరిచేది కూడా అయితే మరింత మంచిది. అలాంటి ఆరోగ్యాన్ని పెంపొదించే టీలో రోజ్ మసాలా ఛాయ్ ఒకటి. ఈ ఛాయ్ తాగడం వల్ల చలికి చెక్ పెట్టడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఇంతకీ రోజ్ మసాలా ఛాయ్‌ని ఎలా తయారు చేసుకోవాలి.? దీనికి కావాల్సిన వస్తువులు ఏంటి.? తయారీ విధానం ఏంటి.?

రోజ్ మసాలా ఛాయ్‌లో సుంగధ ద్రవ్యాలు, గులాబీ రేకులు సమృద్ధిగా ఉంటాయి. దీంతో ఇది ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు రుచిలో కూడా అమోఘంగా ఉంటుంది. రోజ్ టీ తాగడం వల్ల జీర్ణ క్రియ వేగవంతమవుతుంది. గులాబీల్లో ఉండే విటమిన్ ఏ,సీలు చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతాయి. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఈ రోజ్ టీ ఎంతగానో ఉపయోగపడుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్‌ను కంట్రోల్ చేస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ అధిక రక్తపోటుకు నియంత్రిస్తుంది.

అధిక రక్తపోటుకు కారణమయ్యే ఫ్రీరాడికల్స్ నియంత్రించవచ్చు. అలాగే చలికాలంలో వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు ఈ టీతో చెక్ పెట్టొచ్చు. ఈ టీలో ఉండే యాంటీ వైరల్, యాంటీ ఫంగ్, యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు సీజనల్ వ్యాధులను తగ్గిస్తాయి. ఇక నెలసరి నొప్పులతో బాధపడేవారు రోజ్ మసాలా చాయ్‌ని తీసుకోవడం వల్ల ఉపశమనం లభిస్తుంది.

**ఎలా తయారు చేసుకోవాలంటే..**

ముందుగా పాలను వేడి చేసి అందులో టీ పౌడర్‌ను వేయాలి. అనంతరం కాసేపు మరిగిన తర్వాత ఎండు గులాబీ రేకులు, ఒక చెంచాడు తులసి పొడి వేయాలి. అనంతరం అందులో చిటికెడు దాల్చిన చెక్క పొడి, రెండు యాలకుల్ని వేయాలి. అనంతరం బాగా మరగనివ్వాలి. చివరిగా టీని వడకట్టి అందులో కాస్త తేనె కలపాలి. అంతే గరంగరం రోజ్ మసాలా టీ తయారైనట్లే. చలికి చెక్ పెడుతూ, ఆరోగ్యాన్ని కాపాడే ఈ రోజ్ టీని మీరు తాగేయండి మరీ.

# అరికాళ్ళు దురదగా ఉంటున్నాయా.?



శరీరంలో అతి ముఖ్యమైన అవయవం కాలేయం. గుండె, మెదడు శరీరానికి ముఖ్యమైనవి. కాలేయం కూడా మానవ శరీరానికి అంతే ముఖ్యమైనది. కాలేయం ప్రభావితమైతే, శరీరం మొత్తం ప్రభావితమవుతుంది. అందుకే ప్రతిఒక్కరూ కాలేయ ఆరోగ్యం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం, బాధ్యత ఖచ్చితంగా ప్రతి ఒక్కరిపైన ఉంటుంది. కాలేయం దెబ్బతింటే బాగుచేసుకోలేం.. కానీ, ప్రస్తుత ఆహారపు అలవాట్లు, ఆధునిక జీవన శైలికారణంగా చాలా మంది కాలేయం దెబ్బ తినడం, ఊపిరితిత్తులు చెడిపోవడం వంటి సమస్యల బారినపడుతున్నారు. మద్యపానం, ధూమపానం వంటి అలవాట్ల కారణంగా ఎక్కువ మంది ఇలాంటి సమస్యల బారినపడుతున్నారు. శరీరంలో కాలేయం దెబ్బతింటే.. మనలో అనేక సంకేతాలు కనిపిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆ సాంకేతాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**అరికాళ్ళు దురద :** అరికాళ్ళు తరచుగా దురదగా ఉంటాయి. ఈ దురద అంత తేలికగా తగ్గదు. ముఖ్యంగా పాదాల అడుగుభాగంలో విపరీతమైన దురదలు రావడం కాలేయం దెబ్బతినడానికి సంకేతం.

**అరికాళ్ళలో వాపు, నొప్పి :** కొంతమంది తరచుగా వారి పాదాల దిగువ భాగంలో లేదా అరికాళ్ళలో వాపు, నొప్పిని అనుభవిస్తారు. ఇలాంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు. కాలేయంలో ఏదో లోపం ఉందని అర్థం చేసుకోవాలి.. ఎక్కువ కాలం నిర్లక్ష్యం చేస్తే కాలేయం చెడిపోవడం ప్రారంభమవుతుంది.

**పాదాల దుర్వాసన :** తరచుగా పాదాల దుర్వాసన, ముఖ్యంగా అరికాళ్ళ నుండి దుర్వాసన వచ్చినట్టయితే.. నిర్లక్ష్యం చేయకూడదు. పాదాల దుర్వాసన కాలేయ వ్యాధికి ఒక లక్షణం కావచ్చు.

**వెచ్చని పాదాలు :** కొన్ని సందర్భాల్లో, పాదం దిగువ భాగం అంటే అరికాలు వెచ్చగా అనిపించవచ్చు. ఇది కాలేయ సమస్యకు సంకేతం. కాలేయం రక్తాన్ని సరిగ్గా శుభ్రం చేయనప్పుడు, అరికాళ్ళు వెచ్చగా ఉంటాయి.

**పాదాలలో ఎడెమా :** ఇది పాదాలలో వాపు, గుంటలు ఏర్పడే వ్యాధి. కాలేయం సరిగా పనిచేయడం లేదనే సంకేతం. వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

**కాలి గోరు శిలీంధ్రం:** టోనెయిల్ ఫంగస్ కాలేయం దెబ్బతినడానికి సంకేతం.

**కాలి గోళ్లలో తెల్లదనం :** గోళ్లు తెల్లగా మారడం ప్రారంభించినట్లయితే, అది కాలేయం దెబ్బతినడానికి సంకేతం కావచ్చు. ఈ లక్షణాలన్నీ ఇతర కారణాల వల్ల సంభవించినప్పటికీ, అటువంటి సందర్భాలలో వైద్యుడిని సంప్రదించడం అవసరం.

కాలేయం ఆరోగ్యం కోసం కోడి మాసం, సీఫుడ్, బీన్స్ వంటి లీన్ ప్రొటీన్స్ ఆహారం తీసుకోవటం అవసరం ఉంది. ముఖ్యంగా ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహారాలు ఎక్కువగా తీసుకోవటం మంచిది. కాలేయం ఆరోగ్యం కోసం గ్రీన్ టీ తీసుకోవాల్సిన అవసరం ఉంది. కాలేయం ఆరోగ్యం కోసం ఆలివ్ ఆయిల్ ను ఆహారంలో ఉపయోగిస్తే మంచిది. ఆలివ్ ఆయిల్ లో ఆరోగ్యకరమైన కొవ్వు ఉంటుంది. ఇది కాలేయంలో కొవ్వు పేరుకుపోయిన వ్యర్థాలను తొలగిస్తుంది. అలాగే, కాలేయం ఆరోగ్యం కోసం డ్రైఫ్రూట్స్ తీసుకోవడం కూడా మంచిది. డ్రై ఫ్రూట్స్, నట్స్ వంటి ఆహారం కాలేయ పనితీరును బాగా మెరుగుపరుస్తాయి.

# వాము ఆకు తింటే ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు



వాము ఆకు. వాము ఆకులోని యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, ప్రొటీన్స్ వంటి ఖనిజాలు శరీర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇంకా ఈ వాము ఆకు తీసుకుంటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము. వాము ఆకు సీజనల్‌గా వచ్చే జలుబు, దగ్గు సమస్యలను దూరం చేస్తుంది.

వాము ఆకు తింటుంటే జీవక్రియ సక్రమంగా జరుగుతుంది. అజీర్ణ సమస్యతో కడుపు ఉబ్బరంగా వున్నవారు వాము ఆకు తింటే సమస్య తగ్గుతుంది. అధిక రక్తపోటు సమస్య వున్నవారు వాము ఆకు తింటే బీపీ అదుపులో వుంటుంది.

రక్తంలో చెడ్డ కొలెస్ట్రాల్ వున్నవారు ఈ ఆకును తీసుకుంటే కొవ్వు తగ్గుతుంది. డయాబెటిస్ ఉన్నవారు వాము డికాషన్‌ను తాగితే వ్యాధి నుండి ఉపశమనం లభిస్తుంది. కొన్ని వాము ఆకులను తీసుకుని బాగా నలిపి వాసన చూస్తే ముక్కు దిబ్బడ తగ్గుతుంది.

# బత్తాయి రసం తాగితే?



బత్తాయి రసం. ఈ రసం జీర్ణక్రియలో సహాయపడుతుంది. బత్తాయి ఆమ్ల స్వభావం కలిగి ఉండటం వల్ల జీర్ణక్రియను సక్రమంగా ఉంచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. ఇంకా బత్తాయి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము. చిగుళ్ళు- దంతాల వ్యాధులను నివారిస్తుంది. రోగనిరోధక వ్యవస్థను పునరుద్ధరిస్తుంది. ఎముకల ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. కాలేయం, కళ్ళు, చర్మం, కేశాలకు మేలు చేస్తుంది. గర్భధారణలో సమయంలో బత్తాయి రసం తాగుతుంటే మంచిది. బరువు నియంత్రణలో బత్తాయి ఉపయోగపడుతుంది. నాడీ వ్యవస్థకు సహాయం చేసే గుణం బత్తాయి రసంలో వుంది.

## స్వయంభు విఘ్నేశ్వరునికి విశేష పూజలు



చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరంలో అతి ప్రసిద్ధిగాంచిన నస్వయంభు విఘ్నేశ్వరాలయంలో వినాయక నవరాత్రుల ఉత్సవంలో భాగంగా స్వామివారి ఆరో రోజైన శనివారం పసుపు అలంకరణలో దర్శన మిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు అయినా కొండమంచిలి చలపతిరావు.. కొండమంచిలి వెంకట్రావు కొండమంచిలి శ్రీనివాస్. విగ్నేష్. మహేష్ పండితులు కలిపి కార్యసిద్ధి వినాయకుని అలంకరించి సహస్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ కన్వీనర్ జయదేవ్ దేవాదాయ శాఖ ఈవో ఎస్‌విబి సత్యనారాయణమూర్తి, శంకర్, శ్రీనివాసరాజు ఆలయ అభివృద్ధి ప్రోత్సాకులు వడ్డాది నరసింహమూర్తి పంతులు. ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పల సతీష్ గారు.కమిటీ సభ్యులు ఆత్రేయ వరపు రమేష్ భక్తులు పాల్గొన్నారు.

## జాబు మేళా ప్రారంభించిన రత్నాకర్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి వీరునాయుడు కళాశాలలో కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ సహకారంతో శనివారం జాబ్ మేళా ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు రత్నాకర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం యువత ఉద్యోగ అవకాశాల కోసం ఎక్కడికో వెళ్ళనవసరం లేకుండా చదివిన కళాశాలలకే కంపెనీ ప్రతినిధులను తీసుకువచ్చి వారికి ఉద్యోగ కల్పన చేయడం జరుగుతుందని అన్నారు. అనకాపల్లి రూరల్ జిల్లాలో ప్రతిభావంతులైన, నైపుణ్యం కలిగిన యువత ఎంతోమంది ఉన్నారని వారికి సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా కళాశాల యాజమాన్యం పనిచేస్తుందని అన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 15 మల్టీ నేషనల్ కంపెనీల నుండి ప్రతినిధులు ఇక్కడకు విచ్చేసి ఉద్యోగ కల్పన కోసం ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 500 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు అదే రోజు నియామక పత్రాలు కూడా అందజేస్తామని అన్నారు. ఇంటర్వ్యూలను డబ్ల్యూఎన్ఎస్ నుండి ఆర్ ధనలక్ష్మి, పేటీఎం నుండి టీ మోహన్, అపోలో ఫార్మసీ నుండి కే నాగ శంకర్, ముత్తూట్ ఫైనాన్స్ నుంచి పి సునీల్, వరుణ్ మోటార్స్ నుంచి జై దొరబాబు, జీ ఉదయ్, ఎల్ఐసి నుండి ఎల్ రవిచంద్ర, బీ ద్రాక్షాయణి, సుస్వదీపు నుండి బి సత్యనారాయణ, నవత ట్రాన్స్పోర్ట్ నుండి డి వేదవ్యాస్ తదితరులు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ దయా మాధురి, యన్ భాగ్యలక్ష్మి, షేక్ ప్యారిమా, ఎస్ఆర్ జమీర్,యు. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెదముసిడివాడ లో పుట్టగొడుగుల్లా వెలసిన అనధికార లేఅవుట్లు... పట్టించుకోని అధికారులు




పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెదముషిడివాడ పంచాయతీలో పుట్టగొడుగుల్ల వెలసిన అనధికార లే అవుట్లు. కొందరు అక్రమ వ్యాపారులు గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్లు 57-1, 14, 310-5లలో అనదికార లేవుట్ లు వేసి సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు వాపోతున్నారు. ఎటువంటి ల్యాండ్ కన్వర్షన్ గాని పంచాయతీ అనుమతులు గాని లేకుండా పచ్చని పంట భూములను ఫ్లాట్లు గా విభజించి నిబంధనలకు పాతరేస్తూ ప్రభుత్వ ఆదాయానికి తూట్లు పొడుస్తున్నారని పలువురు ఆరోపణలు. ఇంత జరుగుతున్నా ఇటు రెవెన్యూ అధికారులు గాని అటు పంచాయతీ అధికారులు గాని పట్టించుకోవడంలేదని ,పైగా ఈ రెవెన్యూలో జరుగుతున్న అక్రమాలపై పలువురు రెవెన్యూ అధికారులకుఫిర్యాదులు చేస్తున్నా రెవెన్యూ అధికారులు మాత్రం అసలు పట్టించుకోకపోవడం కొసమెరుపు!

## 29న గోవాడ షుగర్ ఫ్యాక్టరీ మహాజన సభను విజయవంతం చేయాలి



చోడవరం, (విశాఖ సమాచారమ్): ఈనెల 29 శుక్రవారం జరిగే గోవాడ షుగర్ ఫ్యాక్టరీ మహాజన సభను విజయవంతం చేయాలని ఫీల్డ్ మాన్ వేపాడ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం బుచ్చయ్యపేట మండలం దిబ్బిడి గ్రామ పంచాయతీ పరిధిలో సభ్య రైతులందరికి కరపత్రాలు అందించారు. అనంతరం మహాజన సభకు రైతులందరు హాజరు కావాలని ఫీల్డ్ మాన్ వేపాడ శ్రీనివాసరావు సూచించారు. సచివాలయ కన్వీనర్ జెర్రిపోతుల రామారావు, రైతులు పాల్గొన్నారు.

## ఈనెల 26 నుండి 29 వరకు జిల్లా వ్యాప్తంగా వికలాంగులకు ఉపకరణాల ఉచిత సరఫరా గుర్తింపు శిబిరాలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఉన్న వికలాంగులు, వృద్ధులకు ఉచిత ఉపకరణాలు అందజేయుటకు గాను జిల్లాలోని నాలుగు కేంద్రాలలో గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. గుర్తించిన వారికి అవసరమైన పరికరాలు హైదరాబాదుకు చెందిన ప్రముఖ కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం ఆలిమ్-కో ద్వారా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ శిబిరాలు అనకాపల్లి చోడవరం ఎలమంచిలి నర్సీపట్నంలలో ఉదయం గం.10ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు జరుగుతాయన్నారు. వికలాంగులు వయోవృద్ధులు ఈ శిబిరాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 26వ తేదీ మంగళవారం అనకాపల్లి అచ్యుతాపురం కసింకోట మునగపాక పరవాడ సబ్బవరం మండలాల వారికి ఏఎంఏఎల్ కళాశాలలో 27వ తేదీ బుధవారం బుచ్చయ్యపేట చీడికాడ చోడవరం దేవరాపల్లి కె కోటపాడు రావికమతం వి.మాడుగుల మండలాల వారికి చోడవరం గవర్నమెంట్ హైస్కూల్లో 28వ తేదీ శుక్రవారం నక్కపల్లి పాయకరావుపేట ఎస్. రాయవరం మండలాల వారికి ఎలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 29వ తేదీ శుక్రవారం గొలుగొండ కోటవురట్ల మాకవరపాలెం నర్సీపట్నం నాతవరం రోలుగుంట మండలాల వారికి నర్సీపట్నం పెద్ద వడ్డేపల్లి ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. కావలెను. ఉపకరణముల గుర్తింపు కొరకు హాజరుగు వారు మెడికల్ బోర్డు ద్వారా జారీ చేసిన సదరమ్ వైద్య ధృవీకరణ (40 % లేదా అంతకన్నా ఎక్కువ)ఆదాయ ధృవీకరణ పత్రము (నెలకు15 వేలకుమించకుండా)రేషన్ కార్డ్ లేదా ఓటరు కార్డు (చిరునామా కొరకు),ఆధార్ కార్డ్,2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు (అంగవైకల్యము కనిపించే విధంగా ఉన్నది) యు డి ఐ డి కార్డ్ తీసుకురావాలన్నారు. అయితే అభ్యర్థి గత మూడు సంవత్సరములలో ఈ ఉపకరణములు తీసుకున్న వారు అర్హులు కారని, శిబిరాలు సహాయ ఉపకరణముల కొరకు గుర్తింపు మాత్రమేనని వెల్లడించారు. శిబిరాలలో ఏవిధమైన వైద్య ధృవీకరణ పత్రాలు, పింఛన్లు మంజూరు చేయబడవని చెప్పారు. హలో అర్హత ఉన్న వికలాంగుల అందరూ ఈ శిధిలలో పాల్గొని వారికి అవసరమైన ఉపకరణాలను పొందవచ్చని ఆయన తెలిపారు.

## రోడ్డుపై బైఠాయించిన పైలా ప్రసాదరావును అదుపులోనికి తీసుకున్న పోలీసులు



చోడవరం, (విశాఖ సమాచారమ్): చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కోటపాడులో రోడ్డుపై బైఠాయించిన మాడుగుల టిడిపి సీనియర్ నేత పైలా ప్రసాదరావుతో సహా పలువురు టిడిపి నాయకులను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం జీపులో తరలించారు. ఎక్కడికి తీసుకెళ్ళింది సమాచారం అందించలేదు. ఈ సందర్భంగా ఉద్రిక్తత నెలకొంది. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా పైలా ప్రసాదరావుతో సహా పలువురు నేతలు, కార్యకర్తలు కోటపాడు జంక్షన్ లో ఉదయం నిరసన చేపట్టారు.

## రైతులకు6.87లక్షలచెక్కును అందచేసిన చైర్‌పర్సన్



చోడవరం, (విశాఖ సమాచారమ్): ఎం.కె. వల్లాపురం సహకార పరపతి సంఘంలో 375 మంది సభ్యు లకు వచ్చిన వడ్డీ రాయితీ రూ.6.87 లక్షలను చెక్కు రూపంలో శుక్రవారం సంఘం చైర్పర్సన్ కోట్ని వరహాలరాజు, కార్యదర్శి లక్ష్మణ మూర్తి రైతులకు అందచేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్, కార్యదర్శి మాట్లాడుతూ సంఘ సభ్యులకు ఎకరా భూమికి రూ. మూడు లక్షల నుంచి 5 లక్షల వరకూ రుణాలు ఇస్తామని తెలిపారు. కోళ్ల ఫారం, డెయిరీ ఫారాలకు దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల సమస్యలను తెలపండి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పోలింగ్ కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో, ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో ఏమైనా మార్పులు చేర్పులు, మరమ్మత్తులు మొదలైన విషయాలను తెలియజేయాలన్నారు. కేంద్రాల క్రమబద్ధీకరణ (రేషనలైజేషన్), మరమ్మత్తులు ఇప్పటికే పూర్తి చేసామని, ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో వీఆర్వోలైన ఆర్డీవోలు చిన్ని కృష్ణ జయరాం, ఎస్ డిసిలు ప్రమీల గాంధీ, జ్ఞాన వేణి, రామలక్ష్మి, ఏ ఈఆర్వోలైన తాసిల్దార్లు జేవి రత్నం గంగాధర్ రావు, అన్నాజీ రావు, తిరుమల బాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు గొర్లె సూరిబాబు (వైసిపి) జి. చెన్నారావు( బి ఎస్ పి), సిహెచ్. నాగేశ్వరరావు (బిజెపి), బి.శ్రీనివాసరావు( టిడిపి), కే హరినాథ బాబు (ఆప్ ఆద్మీ), ఐ.ఆర్. గంగాధర్ (కాంగ్రెస్), ఆర్. శంకరరావు ( సిపిఎం) తదితరులు పాల్గొన్నారు.

## మూడవ ఎంసిఎ బార్జ్ ప్రారంభం, ఎల్ఎస్ఎఎం 9 (యార్డ్ 77)



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మూడవ క్షిపణి కమ్ మందుగుండు సామగ్రి బార్జ్, యార్డ్ 77 (ఎల్ఎస్ఎఎం 9)ని సిఎండిఇ జి.రవి, యుద్ధనౌక ఉత్పత్తి సూపరింటెండెంట్ (విశాఖపట్నం) 22 సెప్టెంబర్ 23 న ఆంధ్రప్రదేశ్ తూర్పు గోదావరి, గుత్తెనదీవిలో (M/s SECON లాంచ్ సైట్) ప్రారంభించారు. స్వదేశీ తయారీదారుల నుండి సేకరించిన అన్ని ప్రధాన మరియు సహాయక పరికరాలు/వ్యవస్థలతో, ఈ బార్జ్ రక్షణ మంత్రిత్వ శాఖ యొక్క "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమాలకు గర్వకారణం.

## టాప్ యూజర్‌గా బైన గిరిబాబుకు ప్రశంసా పత్రం అందచేసిన ధర్మశ్రీ



చోడవరం, (విశాఖ సమాచారమ్): ఆదివారం టీం జగనన్న యాప్ లో రాష్ట్ర ప్రగతి కోసం జగనన్న చేస్తున్న కృషిని యాప్ ద్వార రాష్ట్ర మంతట తెలియజేసిన టాప్ యూజర్ గా చోడవరం నియోజకవర్గం నుండి నిలిచిన బైన గిరిబాబుకి ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు స్థానిక శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ చోడవరం వైసీపీ కార్యాలయంలో గౌరవప్రదంగా వారి చేతులు మీదగా ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.

## మాకు వద్దు ఆ మాయదారి బల్క్‌డ్రగ్ ప్రాజెక్ట్... మత్సకార జేఏసీ





నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లో ఇటీవల కాకినాడ లో తిరస్కరించిన బల్కడ్రగ్ ప్రాజక్టుతో ఇబ్బందులు మరో ఉద్దానంలా తయారవుతుందని ఆంధ్ర మత్స్యకర జేఏసీ నాయకులు అన్నారు.ఆంధ్ర మత్స్యకర జేఏసీ సంఘ అధ్యక్షులు ఆదేశాల మేరకు సంఘ సభ్యులు అందరము వ్యతిరేకస్తున్నాముఅంతే కాకుండా అనేక రకాల కెమికల్ కంపెనీలు పెట్టి సముద్రం మొత్తం కాలుష్యము అయిపోయి సముద్రాన్ని నమ్ముకొని జీవిస్తున్న కోస్తా మత్స్యకార్ల గ్రామాలు అన్ని గ్రామాలు వదిలి అన్నామో రామచంద్రా అని పొట్ట చేత పట్టి ఇతర రాష్టాలు ఇతర జిల్లాలు పోవాల్సి వస్తున్నదని అటు ఇచ్చాపురం నుండి కాకినాడ వరకు ఉన్న గ్రామాలు అన్ని కాళీ చేయవలిసి వస్తున్నదని వారు వాపోయారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలు పనికి మాలిన కంపెనీలు అన్ని పెట్టడానికి కోస్తా తీరమే ఉందా ఇదే కంపెనీ ని కాకినాడలో పెట్టుటకు ప్రయత్నం చేస్తే వారు ఎదిరిస్తే ఇప్పుడు అదే మా మండలంలో పెట్టడం దుర్మార్గం అసలు ప్రభుత్వాలుకు మత్స్యకార్లు కోస్తా తీరప్రాంతాల్లో ఉండకూడదా అందువలన కేంద్రం క్యేబినేట్ని ర్ణయం మార్చికోవాలని మా మండలంలో ఈ కంపెని నిర్ణయం మార్చు కోవాలని మా ఆంధ్ర మత్స్యకర జేఏసీ ద్వారా ఖండిస్తున్నాం ఒక వేళఅదే ప్రభుత్వం నిర్ణయం అయితే మత్స్యకార్లు అందరు ముకుమ్మడి ధర్నాలు తప్పవని ప్రభుత్వం ను హెచ్చరించారు ఇప్పుడుకే హెటరో డ్రగ్స్ కంపెనీ వలన అనేక జబ్బులుతో చస్తూ జీవిస్తూ బతుకు తెరువే లేక ఇబ్బందులు పడుతున్నామని జేఏసీ అధ్యక్షులు కార్యదర్శి అమ్మోరయ్య కోదండరాం పత్రికావిలేకర్లకు తెలియజేసారు.

## ఘనంగాశ్రీ గౌరీ పరమేశ్వరుల ఊంజల సేవ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు శ్రీ గౌరీ పరమేశ్వరుల శుక్రవారం184వ ఉంజల్ సేవ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమమునకు దేవాలయ అర్చకులు.అంపోలు గోపాల కృష్ణ శర్మ , పొందూరు సూర్య నారాయణ శాస్త్రి,శేషు, సాయి , వేదవిదులైన పండితులచే నిర్వహించబడినది. ఈ ఉంజల్ సేవలో పాల్గొన్న బుద్ధ మహాలక్ష్మి నాయుడు (అరవింద్) ఝాన్సీ దంపతుల కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు అంపోలు గోపాలకృష్ణశర్మ అర్చక బృందం ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు, కార్యదర్శి బుద్ధ రమణాజీ, కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ, పాలకవర్గ సభ్యులు గీత మహిళా మండలి సభ్యులు, భక్తులు పాల్గొనడం జరిగింది.

## పరవాడలో ఆదివారం భారీ అన్న సమారాధన



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడలో వినాయక చవితి సందర్భంగా ఆదివారం చుక్క మరియు సిరిపురపు వారి వీధి క్రేజీ అండ్ బ్యాడ్ బాయ్స్ యూత్ , బీసీ కాలనీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. కావున భక్తులు ఈ కార్యక్రమంలో విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని కోరారు.

## వైవీ సుబ్బారెడ్డిని కలిసిన పసుపు వెంకట లక్ష్మి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం అనకాపల్లి రీజనల్ కోఆర్డినేటర్ రీజనల్ కో- వైవీ సుబ్బారెడ్డి విజయనగరం అల్లూరి జిల్లా విశాఖపట్నం జిల్లా మరియు విజయనగరం జిల్లా మహిళా జనరల్ ఇంచార్జి మరియు 26వ వార్డు ఇంచార్జి పసుపు వెంకట లక్ష్మి పార్టీ సమస్యలను మర్యాదపూర్వకంగా చర్చించారు.

## పిట్టవానిపాలెం శెట్టి బలిజి సంఘం ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన



పరవాడ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 77వ వార్డు పరిధి పిట్టవానిపాలెం, శెట్టి బలిజి సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా శనివారం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వార్డు కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి ముఖ్యఅతిథిగా విచ్చేసి వినాయకుని దర్శనం చేసుకొని అనంతరం మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్న సమారాధన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1000 మంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అండిబోయిన రామునాయుడు, దేవుళ్ళు, అచ్చారావు, నూకరాజు, రాము, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి పండుగకు విస్తృత ఏర్పాట్లు



విజయనగరం: శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను పండుగకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. జిల్లా ఎస్పి దీపికతో కలిసి కలెక్టర్ నాగలక్ష్మి శనివారం పైడితల్లి అమ్మవారి ఆలయాన్ని, పరిశర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తుల రాకపోకలు, విఐపిల దర్శన ఏర్పాట్లపై ఆలయ అధికారులతో చర్చించారు. అమ్మవారి ఆలయం ప్రక్కనున్న కట్టడాలను త్వరగా తొలగించి చదును చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, అమ్మవారి పండుగకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. సామాన్య భక్తులకు సైతం సంతృప్తికరమైన దర్శనం జరిగే విధంగా ప్రణాళికను రూపొందిస్తామని అన్నారు. దీనికోసం వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, సంస్థల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా పండుగను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ పర్యటనలో ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, మున్సిపల్ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు, డిఎస్పి ఆర్.గోవిందరావు, తాశిల్దార్ కోరాడ శ్రీనివాసరావు, ఆలయ ఇఓ సుధారాణి, ప్రధాన పూజారి బంటుపల్లి వెంకటరావు, ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దృష్టికి ఆదివాసుల సమస్యలు



అరకులోయ, (విశాఖ సమాచారమ్): అరకు వ్యాలీ మండల న్యూస్ తేదీ గిరిజన వ్యవహారాల శాఖ కార్యదర్శి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా. శాస్త్రి భవన్ న్యూఢిల్లీ. నందు మరియు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ. సి డబ్ల్యూ శాశ్వత మెంబర్ .ఎస్సీ. ఎస్టీ. బీసీ మరియు మైనారిటీ జాతీయ సమన్వయకర్త. మాజీ ఐ.ఏ.ఎస్ అధికారి. గౌరవనీయులు కొప్పుల రాజు. గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదివాసులపై జరుగుతున్న దాడులు జి. ఓ. నెంబర్ 3. చట్టబద్ధత కల్పించాలి. ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లను రెవెన్యూవల్ చేయాలని. 1/70 చట్టం ప్రతిష్టంగా అమ్మాయిలు చేయాలి . ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పటిష్టంగా అమలు చేయాలి రాష్ట్రంలో ఐటీడీఏ పరిధిలో బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని . బోయా.బెంతు ఒరియా గిరిజనేతరులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వైసిపి పార్టీ ఆదివాసుల జాబితాలో చేర్పించడం వలన ఆదివాసులకు భారీ అన్యాయము జరుగుతుంది . అల్లూరి సీతారామరాజు జిల్లా లో అనంతగిరి మండలము చింతపల్లి మండలం నందు ఎలక్ట్రికల్ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణం మరియు అరకు నియోజకవర్గ పరిధిలో మైనింగ్ తీయడం వలన ఆదివాసులకు నష్టం జరుగుతుందని. మంచినీరు. రహదారి సౌకర్యము అనేక రకాల సమస్యలను గిరిజన వ్యవహారాల శాఖ కార్యదర్శి కేంద్ర ప్రభుత్వం దృష్టికి. ఆదివాసుల సమస్యలు పరిష్కారం చేయాలని తీసుకు వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా గౌరవ కొప్పుల రాజు గారు ఈ సమస్యలను సానుకూలంగా స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎంపీల ద్వారా పార్లమెంట్లో చర్చించి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్ మెన్ బెల్లం నాయక్ గారు పాల్గొన్నారు అని అరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీమతి పాచి పెంట శాంతకుమారి న్యూఢిల్లీ నుండి.మీడియా మిత్రులకు తెలియజేస్తారు.

## ఇవిఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్



విజయనగరం: స్థానిక ఇవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ శనివారం తనిఖీ చేశారు. అక్కడి భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన గదులను, వాటికి వేసిన సీళ్లను పరిశీలించారు. రెండు గోదాముల్లోని సిసి కెమేరాలు, విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని ఆదేశించారు. గోదాముల్లోని అనవసర వస్తువులను తక్షణమే అక్కడినుంచి తీసివేయాలని సూచించారు. ఖాళీ గదులన్నిటినీ శుభ్రంచేసి, వినియోగానికి సిద్దంగా ఉంచాలని, గోదాములవద్ద భద్రత పటిష్టం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**ఇవిఎంల తొలిదశ తనిఖీ పరిశీలన**

గోదాములవద్ద జరుగుతున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల తొలిదశ తనిఖీ (ఎఫ్ఎల్‌సి) ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఇంజనీర్లు అక్కడి ప్రక్రియను కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలోని సుమారు 5,600 ఇవిఎంలను తనిఖీ ప్రక్రియను ఈ నెల 20 న ప్రారంభించామని, రేపటితో ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు ఇంజనీర్లు తెలిపారు. భెల్‌కు చెందిన ఐదుగురు ఇంజనీర్ల ఆధ్వర్యంలో, శిక్షణ పొందిన సచివాలయాల ప్లానింగ్ సెక్రటరీలు ఇవిఎంల తనిఖీలు నిర్వహిస్తున్నారు.

ఈ తనిఖీల్లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ దేవ్ ప్రసాద్, నెల్లిమర్ల తాశిల్దార్ డి.ధర్మారావు, డిటి శైలజ, మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్, వైస్ చైర్మన్ సముద్రాల రామారావు, వైకాపా ప్రతినిధి శ్రీనివాసరెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద ఆసుపత్రికి కొత్త హంగులు



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలోని వేంపాడు గ్రామంలో ఆయుర్వేద ఆస్పత్రి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అయుష్మాన్ భారత్ కార్యక్రమంలో ప్రభుత్వం ఆయుర్వేద ఆస్పత్రుల్లో కనీస సదుపాయాలను కల్పించేందుకు నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రి లో అవసరమైన ఫర్నిచర్, తాగునీరు, సుమారు 60 అడుగుల రహదారి నిర్మాణం, వాష్ రూమ్, అవసరమైన సదుపాయాలను రూ.3లక్షల వ్యయంతో కల్పించనున్నారు. ఎలమంచిలి ఆయుర్వేద ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినయ్ కుమార్ ఇన్ఛార్జిగా ఈ పనులను తనిఖీ చేస్తున్నారు. పీఏసీఎస్ పర్సన్ ఇన్ ఛార్జి అయినంపూడి మణిరాజు, సర్పంచ్ ఏడిది నూకరత్నం సహా కమిటీ సభ్యుల పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే నెలాఖరునాటికి ఆయుర్వేద ఆస్పత్రి రూపురేఖలు మారిపోతాయని మణిరాజు చెప్పారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చింతామణి గణపతి దత్త క్షేత్రంలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అమృత దివ్య హస్తముల మీదుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతిష్ఠించిన దక్షిణ భారతదేశంలో అత్యంత అరుదైన ఏకైక అతి పెద్ద చింతామణి గణపతి దత్త క్షేత్రములో గణపతి నవరాత్రి మహోత్సవములు . 18 సోమవారం ప్రారంభమయ్యాయి. తేది 26 మంగళవారం వరకు ఉత్సవ మూర్తికి అభిషేకములు, విశేష అర్చనలు అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్టు ఆలయ నిర్వాహకులు తెలిపారు. 23న శనివారం పాలు, కుంకుమలతో అభిషేకం, తిల హోమం ఘనంగా నిర్వహించారు.. భజన కార్యక్రమం చింతామణి భజన మండలి విశాఖపట్నం వారి కోలాట బృందం కనుల విందు చేసింది.

గణపతి నవరాత్రులలో ప్రతిరోజూ 21 పత్రాలతో పూజ నిర్వహిస్తారు. మధ్యాహ్నంఒంటి గంటకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఆలయ ఎం ఆంజనేయ రాజు ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ, ఇతర ట్రస్టీ సీపీరామరావు, ఎం రుషికేష్, సీహెచ్. సోమయాజులు, ఏ .పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నేడు ప్రపంచ నదుల దినోత్సవం



భారతదేశాన్ని నదుల భూమిగా పిలుస్తారు. భారతదేశంలో అనేక నదులు ఉద్భవించి ప్రవహిస్తున్నాయి. భారతదేశంలో ప్రధాన, చిన్న నదులతో సహా దాదాపు 200 ప్రధాన నదులు ఉన్నాయి. అలాంటి నదులను మన దేశంలో పవిత్రంగా భావిస్తారు. నదులకు దేవతా హోదా ఇస్తారు. వారిని అమ్మవారిగా పూజిస్తారు. అయితే, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నాలుగో ఆదివారం ప్రపంచవ్యాప్తంగా రివర్ డే గా జరుపుకుంటారు. ఈ ఏడాది సెప్టెంబర్ 24న అంతర్జాతీయ నదుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. నదుల హక్కు అనేది ఈ ఏడాది థీమ్. నదులను జాతీయ ఆస్తులుగా ప్రకటించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2005లో మొదటిసారిగా ప్రపంచ నదీ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నదులను రక్షించే లక్ష్యంతో ఈ వేడుకను ప్రారంభించారు. ప్రతి సంవత్సరం అంతర్జాతీయ నదుల దినోత్సవం భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా అనేక నదులు ఉన్నాయి. ప్రతి నదికి దాని స్థల పురాణానికి సంబంధించి అద్భుతమైన కథ ఉంటుంది. దేశమంతటా ప్రవహించే నదులు వాటి వైభవాన్ని, అందాన్ని చాటిచెబుతున్నాయి.

హిందూ మతంలో యమున, బ్రహ్మపుత్ర, సింధు, గోదావరి, నర్మద, కృష్ణ, మహానది, తపతి, వివస్త, సరస్వతి, కుంభ, కావేరి, శరావతి వంటి నదులను అత్యంత పవిత్ర నదులుగా గొప్పగా పరిగణిస్తారు. నదిలో స్నానం చేయడం, పూజించడం పవిత్రంగా భావిస్తారు. పవిత్ర నదిలో స్నానం చేయడం వల్ల మనస్సు, శరీరం రెండూ శుభ్రమవుతాయని భావిస్తారు. . సకల పాపాలు పోగొట్టుకోవడానికి నదిలో స్నానం చేయాలని నమ్ముతారు. నదీస్నానం చేస్తే ఆరోగ్యం మెరుగవుతుందనే బలమైన విశ్వాసం కూడా ఉంది. నది ఉన్నా లేకపోయినా గంగా, యమున, సింధు, గోదావరి, నర్మద, కృష్ణా, కావేరీ అనే సప్త నదులను ఇంట్లో స్నానం చేసేటపుడు స్మరించుకుంటారు. ఈ నామాలను పఠించి స్నానం చేస్తే పుణ్యం కలుగుతుందని నమ్ముతారు. పాపం నాశనం అవుతుంది. గంగా నదికి ప్రత్యేక స్థానం ఇస్తారు. గంగా పూజ, గంగాస్నానం అన్నీ పవిత్రమైనవి.

హిమాలయ కొండల్లో ప్రవహించే సింధు నది నుండి మన నాగరికత ప్రారంభమైంది. భారతదేశం చారిత్రక విలువలు సింధు నదితో ముడిపడి ఉన్నప్పటికీ, గంగా భారతదేశంలో అత్యంత ప్రసిద్ధ, పురాణ నదిగా పరిగణించబడుతుంది. గంగా నది హిందువులకు అత్యంత పవిత్రమైన నది. దీనిని దేవతగా పూజిస్తారు. గంగా నది హిమాలయాలలోని గంగోత్రిలో పుడుతుంది. గంగానదికి ఉన్నంత ప్రాముఖ్యతను, ఘనతను పొందిన నది ప్రపంచంలో మరొకటి లేదు. సింధు, గంగానదితో పాటు, గోదావరి నది భారతదేశంలో అత్యంత ముఖ్యమైన నది. గంగానది తర్వాత ఇది రెండవ అతిపెద్ద నది. హిందూ గ్రంధాలలో గోదావరి నదిని పవిత్ర నదిగా పరిగణిస్తారు. గోదావరి నది అనేక శతాబ్దాలుగా గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించింది. భారతదేశంలోని ప్రతి నది లక్షలాది ప్రజల జీవనాధారంగా నిలుస్తుంది.

## వైసీపీ ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలను ముక్తకంఠంతో ఖండిస్తున్న తెలుగుదేశం నేతలు



చోడవరం, (విశాఖ సమాచారమ్): బుచ్చయ్య పేట మండలం బంగారమెట్ట గ్రామంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు చోడవరం వ్యాప్తంగా తెలుగుదేశం నేతలు, చంద్రబాబు, ఎన్టీఆర్ అభిమానులు తీవ్ర ఆందోళనలు చేపడుతున్నారు. పలు గ్రామాలలో రోడ్లపైకి వచ్చి వైసీపీ ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలను ముక్తకంఠంతో ఖండిస్తున్నారు.

## పట్టణంలో ఘనంగా శ్రీవారి పవిత్రోత్సవాలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లిలో ప్రసిద్ధి చెందిన దేవుని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము లో శనివారం పవిత్ర ఉత్సవాలలో భాగంగా స్వామివారు ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, అర్చన నిర్వహించిన అనంతరం పంచామృతం అభిషేకంను వేద పండితులు చేశారు. ఈ కార్యక్రమంలో. ఆలయ చైర్మన్ సకలా రాజ్యలక్ష్మి గోవిందరావు, ఆలయ ఈవో కీర్తి ఆదినారాయణ, ధర్మకర్తలు శ్రీధరాల కోమలి, సుంకర వెంకటేశ్వరరావు, ఉమ్మిని పైడిరాజు, రాజాన లక్ష్మి, సూరిశెట్టి చిన సన్యాసిరావు, బెల్లాన అనురాధ, ఆలయ ప్రధాన అర్చకులు పులఖండం గిరిబాబు, పులఖండం విజయ్ బాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తమ సమస్యలను పరిష్కరించాలని వై వి సుబ్బారెడ్డిని కోరిన అనకాపల్లి కళాకారులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర సమన్వయకర్త వై వి సుబ్బారెడ్డినీ శనివారం విశాఖ సర్క్యూట్ హౌస్ లో అనకాపల్లి కళాకారుల సంఘం ప్రతినిధులు తమ సమస్యలను పరిష్కరించాలని అభ్యర్థించారు. వీరిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కళాకారులను సుబ్బారెడ్డికి పరిచయం చేశారు. గత నాలుగైదు సంవత్సరాలుగా కళాకారుల జీవనోపాధి అస్తవ్యస్తంగా ఉందని, పోలీస్ ఆంక్షలు మేరకు గ్రామాల్లో వినాయక చవితి దసరా మహోత్సవ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో కళాకారులు ప్రోగ్రామ్స్ లేకపోవడంతో సుమారు వెయ్యి కుటుంబాలు జీవనోపాధి లేదని, ఇప్పటికైనా తమ స్పందించి కళాకారులు జీవనోపాధి సాగే విధంగా సహాయ సహకారం అందించాలని సుబ్బారెడ్డి నీ కళాకారులు కోరారు. ఈ సమస్యపై స్పందించిన సుబ్బారెడ్డి కళాకారుల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ఎన్ఎస్ఎస్ ఆశయాలు, చరిత్ర, ధ్యేయాలు తెలియాలి




**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణ మున్సిపాలిటి శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నాడు జాతీయ సేవా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు, ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ చరిత్ర,ఆశయాలు,ధ్యేయాలు,వాలంటీర్లకు ఉండవలసిన లక్షణాలు వారు పాటించవలసిన బాధ్యతల గురించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.చంద్రశేఖర్ వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రేఖా రామారావు , ఇతర అధ్యాపకులు పిఎస్ జగ్గారావు, బివి రమణ, కిషోర్ లు వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చిట్టిబాబు ఆధ్వర్యంలో వాలంటీర్లు అందరూ ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చే అనర్థాల గురించి మొక్కలు పెంచవలసిన ఆవశ్యకత గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణ పరిసరాలను పరిశుభ్రం చేశారు.

# చంద్రబాబు అరెస్టు నిరసిస్తూ నల్లబెలూన్లను ఎగురవేసిన తెలుగుదేశం జనసేన శ్రేణులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై జగన్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కేసులు అన్యాయంగా అక్రమంగా నిబంధనలను ఉల్లంఘించి అక్రమ కేసులు పెట్టి జైలుకు తరలించినందుకు నిరసనగా శనివారం మధ్యాహ్నం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయం నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు మహిళలు ఊరేగింపుగా రింగురోడ్డు జంక్షన్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద రోడ్లపై కూర్చొని కూర్చొని నల్ల బెలూన్ లు చేతి పట్టుకొని జగన్ రెడ్డి ప్రభుత్వం పై నిరసన తెలియజేస్తూ గాలిలో విడిచిపెట్టారు. జిల్లా అధ్యక్షుడు నాగ జగదీష్ జగన్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాదంశెట్టి నీలబాబు బొలిశెట్టి శ్రీనివాసరావు కోట్ని రామకృష్ణ ధనాల విష్ణుచౌదరి సురే సతీష్ గుడాల సత్యనారాయణ మల్ల గణేష్ విల్లూరి రమణబాబు ఆళ్ల రామచంద్రరావు అండిబోయిన శేషు మల్ల శివన్నారాయణ దూలం ప్రసాదు కుప్పిలి జగన్మోహన్ సాలాపు నాయుడు కోట్ని ఉమా కూరాకుల భారతి బీసెట్టి హేమ ముప్పన గిరిజ పొలిమేర నాయుడు బివిఎస్ అప్పారావు తిప్పాన అప్పారావు బుద్ధ భువనేశ్వరరావు పిళ్ళా తారకేష్ నూకరాజు కేబుల్ రమేష్ సూరిశెట్టి బలమ్మ పీలా శ్యామ్ పెంటకోట వెంకటరమణ పెంటకోట వరప్రసాద్ పూడి త్రినాథ్ బుద్ధ లక్ష్మి అప్పారావు చదరం శివ బొడ్డేడ రాజు కొణతాల బాబురావు తిమ్మాపూర్ గంగాధర్ పెట్ల సత్యనారాయణ బుద్ధ విశ్వనాథం కాండ్రేగుల రవీంద్ర విల్లూరి సత్తిబాబు పెద్ద శ్రీనివాసరావు గంప మహేష్ బత్తుల శ్రీనివాసరావు బొబ్బిలి నరసింహారావు కొణతాల రామారావు కాండ్రేగుల శ్రీనివాసరావు జనసేన తాడి రామ కృష్ణ దూలం గోపి మల్ల శ్రీనివాసరావు నాదముని పనింద్ర మారిశెట్టి ప్రసాదు వీపు రాజు బిశెట్టి సూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసు చోరీ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గోపాలట్నం శ్రీరామ్‌నగర్ బ్లాక్-1లో చైన్ స్నాచింగ్ కలకలం రేపింది. బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు వృద్ధురాలి మెడలోని నాలుగు తులాల బంగారు గొలుసును తెంచుకుని పరారయ్యారు.గోపాలపట్నం క్రైం పోలీసులు, బాధితురాలు తెలిపిన వివరాలివీ.. శ్రీరామ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం జరిగిన పూజల్లో శరగడం రాజేశ్వరి(65) పాల్గొంది. మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో నడుచుకుంటూ ఇంటికి వెళ్తోంది. ఆ సమయంలో బైక్‌పై హెల్మెట్ ధరించిన ఇద్దరు వ్యక్తులు వచ్చి ఆమె మెడలో ఉన్న నాలుగు తులాల రెండు పేటల గొలుసును తెంచుకుని పరారయ్యారు. వెంటనే ఆమె కేకలు వేయడంతో స్థానికులు సంఘటన వచ్చినా ఫలితం లేకపోయింది. దొంగతనానికి పాల్పడిన వారు రైల్వే స్టేషన్ రోడ్డు మీదుగా వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న డీసీపీ నాగన్న, ఏడీసీపీ గంగాధర్, ఏసీపీ సునీల్, సీఐ గొలగాని అప్పారావు, ఎస్ఐలు నర్సింగరాజు, లా అండ్ ఆర్డర్ ఎస్ఐ అప్పలనాయుడు ఘటనా స్థలానికి చేరుకుని.. వివరాలు సేకరించారు. పరిసర ప్రాంతాల్లో సీసీ టీవీ ఫుటేజీలను సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

# నల్లని వస్త్రాలు కట్టుకొని నిరసన తెలియచేసిన నాయకులు, కార్యకర్తలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మూర్ఖ శిఖామణి ఈ జగన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ గండి బాబ్జి అన్నారు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు ను ఖండిస్తూ దక్షిణ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలో భాగంగా శనివారం 42వ వార్డు రైల్వే న్యూ కాలనీలో 27 41 42 వార్డుల నాయకులు, కార్యకర్తలు కళ్ళకు నల్లని వస్త్రాలు కట్టుకొని నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన గండి బాబ్జి మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా అభివృద్ధి పరిపాలనను పక్కనపెట్టి చంద్రబాబు నాయుడు పై కక్ష సాధింపే లక్ష్యంగా జగన్ రెడ్డి పనిచేశాడని వ్యంగ్యంగా అన్నారు 73 ఏళ్ల వయసు ఉన్న వ్యక్తికి జైల్లో కనీస వసతులు లేకుండా చేస్తారా అని ప్రశ్నించారు ఇలాంటి మూర్ఖశిఖామని జగన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఇంటికి పంపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు ప్రపంచవ్యాప్తంగా చంద్రబాబుకు ఉన్న మద్దతు ఆయన అరెస్టు తర్వాత చూస్తున్నామని అన్నారు దేశ అత్యున్నత న్యాయస్థానంలో చంద్రబాబు సచ్చీలత ను రుజువు చేసుకుంటాము అని అన్నారు కార్యక్రమానికి నియోజకవర్గం పరిశీలకులు ఎంవివి ప్రసాద్ విచ్చేశారు కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణ రెడ్డి కె వెంకట



రమణారావు ఐ మధు బాబు తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్కి రామకృష్ణ అకిరెడ్డి జగదీష్ డి కాశీ ప్రసాద్ కుంతీదేవి గట్టు సీత బంగారి నవీన్ కుమార్ వద్దాది వేణుగోపాల్ లక్ష్మీ శివప్రసాద్ పివి రమణ రావు గురునాధరావు ఫ్రాన్సిస్ కోమలి జోత్స్న అనితా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

# విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో ప్రారంభమయిన స్వచ్ఛతా హీ సేవా 2023 కార్యక్రమాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత ప్రభుత్వం ఉక్కు మంత్రిత్వ శాఖ ఆదేశాలకు అనుగుణంగా 'స్వచ్ఛతా హీ సేవా 2023' కార్యాక్రమాలు ఆర్ఐఎన్ఎల్ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో 15 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2023 వరకు నిర్వహిస్తోంది.

'స్వచ్ఛతా హీ సేవా 2023' క్యాంపెయిన్‌లో భాగంగా ఈ రోజు విశాఖ విమల విద్యాలయ, పెదగంట్యాడ, వైజాగ్‌లో ఆర్ఐఎన్ఎల్ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ స్వచ్ఛతా ప్రతిజ్ఞను నిర్వహించింది, ఇందులో 266 మంది పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు, ఆర్ఐఎన్ఎల్ ఉద్యోగులు శనివారం స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు.

పైన పేర్కొన్న కార్యక్రమం తో పాటు 2 ప్రత్యేక కార్యక్రమాలు, అంటే, 'బాల స్వచ్ఛతా జాగృతి' మరియు మేరా దస్ మినిట్ ఈరోజు నిర్వహించబడ్డాయి.

'బాల స్వచ్ఛతా జాగృతి' అనేది 'వ్యక్తిగత పరిశుభ్రత మరియు 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అరికట్టడం'పై అవగాహన కార్యక్రమం.

మేరా దస్ మినిట్ అనేది 'మేరా దస్ మినిట్(నా 10 నిమిషాలు)' అని పిలవబడే 'టీమ్ వర్క్'ను ప్రదర్శించే మరో ప్రత్యేక కార్యక్రమం ఈ రోజు విశాఖ విమల విద్యాలయంలో నిర్వహించబడింది. ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమం లో 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు మరియు 10 నిమిషాల వ్యవధిలో, మొత్తం పాఠశాల ఆవరణలోని 'ప్లాస్టిక్ వ్యర్థాలను' తొలగించి పారవేసారు.

ఆర్ఐఎన్ఎల్-విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగం ఈ కార్యక్రమాలను సమన్వయం చేశారు.

## షాప్సీ యొక్క గ్రాండ్ షాప్సీ మేళా భారత్ అంతటా లక్షలాది మంది విక్రేతలు మరియు వినియోగదారులకు ఉత్సాహాన్ని అందించింది, పండుగ సీజన్‌లో బలమైన వృద్ధిని నమోదు చేసింది

**బెంగళూరు, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైపర్-వాల్యూ ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్ అయిన షాప్సీ బై ఫ్లిప్‌కార్ట్ , ఇటీవల తమ మెగా షాపింగ్ కార్నివాల్ - ది గ్రాండ్ షాప్సీ మేళా యొక్క మూడవ ఎడిషన్‌ను ముగించింది. సేల్ సమయంలో, షాప్సీ భారత్ నుండి అధిక భాగస్వామ్యాన్ని గమనించింది, దేశవ్యాప్తంగా ఉన్న స్థానిక విక్రేతలు మిలియన్ల కొద్దీ వినియోగదారులకు సేవ చేయడానికి కలిసి వచ్చారు. టైర్ 2ం నగరాల్లోని కస్టమర్‌లు ఫ్యాషన్, గృహోవసరాలు, అందం మరియు ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల కోసం షాపింగ్ చేయడంతో, ఈ ఈవెంట్ లక్షలాది మంది ప్రాంతీయ విక్రయదారులకు ఆర్థిక వృద్ధిని అందించింది. అదనంగా, షాప్సీ దాని విస్తృత శ్రేణి విలువ-ఆధారిత ఉత్పత్తులను వినియోగదారుల కోసం, ముఖ్యంగా టైర్ 2 నుండి టైర్ 4 మార్కెట్‌లలో, ఫ్లిప్ కార్ట్ యొక్క బిగ్ బిలియన్ డేస్ 2023 సందర్భంగా తీసుకువస్తుంది.


సెప్టెంబరు 12 నుండి 17 సెప్టెంబర్ వరకు జరిగిన 6-రోజుల ఈవెంట్‌లో, పండుగ సీజన్‌కు సన్నాహకంగా టైర్ 2 మరియు టైర్ 3 మార్కెట్‌లలో అత్యధిక పెరుగుదలతో దేశవ్యాప్తంగా కస్టమర్‌లు అధిక వాల్యూమ్‌లలో నిమగ్నమయ్యారు. ఈ కాలంలో షాప్సీ లో కస్టమర్‌లు 2%ం% పెరిగారు, అందులో 40% మంది మొదటిసారి ఇ-కామర్స్ దుకాణదారులు. ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ మరియు మహారాష్ట్ర అత్యధిక ఆర్డర్‌లకు సహకరించిన రాష్ట్రాలు కాగా , దేశవ్యాప్తంగా ఉన్న టైర్ 3ం నగరాల నుండి 60% మంది కస్టమర్‌లు ఉన్నారు. ఫ్లిప్‌కార్ట్‌లోని షాప్సీ హెడ్ కపిల్ తిరాణి మాట్లాడుతూ, "పండుగ సీజన్ ప్రారంభమైనందున, గ్రాండ్ షాప్సీ మేళా యొక్క మూడవ ఎడిషన్‌కు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా టైర్ 2ం ప్రాంతాల షాపర్‌ల నుండి వచ్చిన స్పందన చూసి మేము ఆశ్చర్య పోయాము.

# అర్బన్ ప్రైమరీ ఆసుపత్రిని పరిశీలించిన కేంద్ర బృందం




**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మున్సిపాలిటీకి చెందిన సోమలింగపాలెం గ్రామంలో గల అర్బన్ ప్రైమరీ ప్రభుత్వ ఆసుపత్రిని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు శనివారం నాడు పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్ర బృందం డాక్టర్ వై.రమణ, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు సోమలింగపాలెం అర్బన్ ఆసుపత్రి ని తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించి ప్రజలకు సేవలు ఎలా అందిస్తున్నారో అడగడంతో పాటుగా నిధులు ఎలా ఖర్చు చేస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లూసి కార్డియా,డాక్టర్ వై.సౌమ్య, ఎస్.ఓ కె. రామచంద్ర రావు, ఫార్మాసిస్ట్ ఆర్. సింహాచలం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ పాలెం లో అన్న సమారాధన



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ పరిధిలోగల జాలారిపేట గ్రామంలో శ్రీ సిద్దివినాయక నిమజ్జనం వేడుకలలో భాగంగా శనివారం ముత్యామాంబ యూత్ ఆధ్వర్యంలో ఉత్సవకమిటి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథి గా గ్రామ సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మండపం వద్ద ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న వార్డ్ మెంబర్ ఒలిశెట్టి పోల్లమ్మ ,గ్రామ నాయకులు ఒలిశెట్టి తాతారావు కంబాల మసేను కంబాల గురుజీ ఒలిశెట్టి జోగరావు కంబాల దేముడు కంబాల మసేను తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు ముందు చెప్పినట్లు..?

స్త్రీయొక్క మానసిక స్థితి ప్రభావం ఆమె గర్భంలోని పిండంపై పడుతుందనేది ఫ్రాయిడ్ చెప్పిన సిద్ధాంతం కదా!

మరి ఈదేశంలో ఎప్పటినుంచో గర్భవతులు భక్తిగాథలూ వీరగాథలూ వినాలనీ చదవాలనీ ఎల్లపుడూ అందమైన ఆరోగ్యవంతమైన బిడ్డకోసం శ్రీరాముని చిత్రపటాన్ని చూస్తుండాలనీ స్మరించుకోవాలనీ..భయంకర వార్తలూ విషాదసంఘటనలకూ దూరంగా ఉండలనీ ఈ ఫ్రాయిడ్ చెప్పకముందునుండే ఎలా చెప్పేవారబ్బా?

బిగ్ బ్యాంగ్ థీరి ఒక అగ్నిగోళం బ్రద్ధలయి స్రుష్టి ఏర్పడిందని తేల్చింది కదా!

మరి మన దేశంలో అనామకుడు సైతం" బ్రహ్మాండం బద్ధలయ్యిందనే "వేదజనిత స్రుష్టి మూలం పలుకుతున్నాడెలా??

భూమి మీద ప్రకృతి ఏర్పడి దాదాపు 200కోట్ల సంవత్సరాలయిందని నేటి సైటింష్టులు చెబుతున్నారు కదా!

మరి మన పురాణాలు చెప్పే కాలమాణం ప్రకారం యుగాలు మహాయుగాలూ మన్వంతరాలూ సంధికాలం లను లెక్కేస్తే...మనం శ్వేతవరాహ కల్పంలో 28 వ మహాయుగంలో కలియుగంలో ఉన్నామని ప్రస్తుత సంవత్సరం ...అంటే 2017 నాటికి 197,29,49,119 సంవత్సరాలు అవుతోంది...మరి సైంటిస్టుల కాలగణనతో సరిపోతోందెలా??

బిగ్ బేంగ్ జరిగి విడిపోయిన పదార్థం వల్ల సృష్టి ఏర్పడిందని అది తిరిగి కేంద్రం వల్ల ఆకర్షింపబడి పదార్థం ఏర్పడటం వల్ల సృష్టి నశించి శూన్యం అవుతుందనీ అది తిరిగి మళ్లీ బ్రద్ధలయి సృష్టి మొదలవుతుందని ఇలా జరుగుతునే ఉంటుందని నేటి సైన్స్ చెప్పిన విశ్వముఖులిత సూత్రం కదా!

మరి వేదసారమైన భగవద్గీత లో చెప్పబడిందేంటి?కల్పకం అంతమందు సకల ప్రాణులూ తనయందు లీనమవుతాయని మళ్ళీ కల్పకం ఆరంభంలో అన్నీ తననుండి పుట్టుకొస్తాయని భగవానుడు చెప్పినట్లు ఉందెలా??

ప్రతీ చర్యకూ సమాన స్థాయిలో ప్రతిచర్య ఉంటుందనేది న్యూటన్ చెప్పిన సూత్రం కదా!

మరి వేల సంవత్సరాలనుండి భారతదేశంలో వినిపించే కర్మసిద్ధాంతం చెప్పేది ఏంటి?? ఎవరు ముందు చెప్పినట్లు?

తొలివిమాన నిర్మాణం చేసిన మేధావులు రైట్ సోదరులు కదా!

అంతకుముందునండే భారతీయులకు ఉన్న విమానశాస్త్రాన్ని కూడా కాస్త పక్కనపెడదాం..రైట్ సోదరుల కంటే ముందు శివరాం బాపూజీ తల్పాడే అనే పండితుడు మన పురాతన గ్రంథాల ఆధారంగా తయారుచేసిన "మరుత్సఖి"గాలిలో ఎగిరింది కదా..మధ్యలో ఆగిపోయిన ఆవిమాన ప్లాన్ ని ఈయన వారసులు ఓ ఆంగ్లేయ కంపెనికీ అమ్మినట్లు తెలుస్తోంది...మరి అది ఏమైనట్లో...ఆ ప్రస్తావనే తేదెందుకు ఈ ప్రపంచం...

మొక్కలకు ఫీలింగ్స్ ప్రాణం ఉన్నాయని నిరూపించింది మన దేశీయుడైన శాస్త్రవేత్త జగదీశ్ చంద్రబోస్ కదా!

మరి ముందు ఈ విషయం మనవారికి తెలియదా?మన గ్రంథాలలో వృక్షాల భావాల ప్రస్తావనలు లెక్కలేనన్ని ఉన్నాయే...మన ఋషులు మొక్కలను ప్రార్థించే దర్భలను సేకరించేవారు(భాధ పెడుతున్నందుకు క్షమించమని)..మరి వారికి ఈ విషయాలు తెలియదనే అనుకుందామా...

పెద్దపెద్ద వృక్షాలయే మొక్కల్ని రూపలక్షణాలు మారకుండా కుండీలలో చిన్నమొక్కలుగా పెంచే ప్రక్రియ"బోన్సాయ్"నేటి విజ్ఞానశాస్త్రం కదా!

మరి భారతీయ ప్రాచీన ఆయుర్వేద ఋషి చరకుడు తన చరకసంహిత గ్రంథంలో "వామన తను వృక్ష్యాది విద్య"అను ప్రకరణంలో వైద్యానికి ఉపయోగించే పెద్దవృక్షాలను గుణం చెడకుండా చిన్నమొక్కలుగా పెంచే ఈ విధానాన్నే తెలిపాడెలా??

సముద్రగర్భంలో అగ్నిపర్వాతాలు ఉన్నట్లు మనం ఈమధ్య గమనించినట్లు చెప్పుకుంటాం కదా!

మరి మన పురాణాలకాలం వారికి ఈ "బడభాగ్ని"గురించి ఎలా తెలిసిందబ్బా...

లోహవిజ్ఞానంలో నేటిమనం చాలా అడ్వాన్స్ గా ఉన్నమని చెబుతాం కదా!

మరి ప్రాచీన భారతీయులు ఢిల్లీలో నిర్మించిన ఇనుప స్తభం ఇప్పటికీ తుప్పు పట్టకుండా నిలిచి ఉంటే దానికి పోటిగా ఆధునికులు నిర్మించిన ఇనుప స్తభం తుప్పపట్టి కనిపిస్తుందెలా??

నిర్మాణ రంగంలో ఆధునికులు చాలా ముందున్నాం అని చెప్పుకుంటాం కదా!

మరి వేల సంవత్సరాల నాటి ఆలయాలు కోటలూ ఇప్పటికీ నిలచి ఉంటే గత 500సం లోపు నిర్మాణాలు నిలబడుటలేదేమి?

గోల్కొండకోటలోని శబ్ధప్రసారపద్ధతి వివిధ దేవాలయాలోని సంగీతం పలికే స్తంభాలూ శివాలయంలో లింగంపై చెక్కుచదరని నీడ పడే నిర్మాణాలూ.....వీటన్నిటికీ ప్రాచీన భారతీయులకు నేటి ప్రపంచం ఇచ్చే సమాధానమేంటి??

అణువు పరమాణువు గురించి వాటిలోని శక్తి గురించి ఆధునికులకు మాత్రమే తెలుసు కదా!

మరి భారతీయ గ్రంధాలు తిరగేస్తే పరమాణువుల గురించి "వైషేశిక సూత్రం"అంటూ ఓ గ్రంధమే కనిపిస్తుందే...దీనిని రాశిన కశ్యపుడను ఋషికి కణాల వివరణ చెప్పిన కారణంగా కణాదమహర్షి అను పేరువచ్చినట్లు తెలుస్తోంది....ఎవరు ముందు చెప్పినట్లు??

మెండలీఫ్ ఆవర్తన పట్టికలో పాదరసం,బంగారం పక్కపక్కన చూపించేవరకూ పాదరసం నుండి బంగారం చేయవచ్చని మనకు తెలియదు కదా!

మరి వీటి గురించి తెలీకుండానే మన పూర్వీకులు ఈపని ఎలా చేశారు...ఈ పని చేసేవారిని "రసవాదులు"అనికూడా పేరెట్టి పిలిచారే.....

సూర్యుడు ఓ నక్షత్రమనీ చాలా నక్షత్రాలలో సూర్యుడు కూడా ఒకడు మాత్రమేనని మన నేటి శాస్త్రజ్ఞుల విజ్ఞానం కదా!

మరి మన పూర్వీకులకు ఇది తెలియకుండానే అరుణ మంత్రంలో "సప్తదిశో నానా సూర్యాః"అని చెప్పారనుకుందామా??

భూమినుండి విడివడిన కొంతభాగమే చంద్రుడనీ ఆ భాగం విడివడిన చోటు పసిఫిక్ మహా సముద్రం ఏర్పడిందనీ శాస్త్రవేత్తల పరిశీలన కదా!

విజ్ఞానాన్ని కథలుగా చెప్పే సంస్కృతి గల మన దేశ పూర్వులు చెప్పిన సాగరమథనం కథ ద్వారా బాగా గమనిస్తే తెలిసేదేంటి?పాల సముద్రం నుండి చంద్రుడు పైకెగసినట్లు చెప్పారే...

ప్రపంచం నేడు చదువుతున్న చరిత్ర ప్రకారం గ్రహణం గురించి మొదటగా చెప్పింది చైనావారని చెప్తున్నారు కదా!(2137 క్రీ.పూ)

అంతకు పూర్వం వాడైన అత్రిమహాముని చరిత్రకు పనికిరానివాడెలా అయ్యాడు?ఆయన తయారు చేసిన "తురీయ బ్రహ్మ"అనే టెలిస్కోప్ సహాయంతో మొదటగా గ్రహణం పరిశీలించాడే(ఋగ్వేదం 5వమండలం 40-6 మంత్రం)

ఈ విషయం మన గ్రంధాలలో అనేక చోట్ల కనిపిస్తోందని శ్రీ బాలగంగాధర్ తిలక్ తేల్చారు కూడా.....

ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో....మనకు జరిగిన అన్యాయం వర్ణించలేనిది...రాతి యగంలో వేదాలు రాశిన వారికి అంత జ్ఞానం ఉండదని విదేశీయులు నేర్పిన చిలకపలుకులు నేటికీ వల్లే వేసే బానిస మనస్కులు తెలుసుకోవలసిందీ ఒకటుంది...రాతియుగం పరాయి పాలన...అంతకుముందంతా రత్నయుగమేనని...

ప్రపంచం కళ్ళు తెరవక ముందే మనం చిరునవ్వు నవ్వాం, ఆటలాడి పాటలు పాడాం..

ఇప్పుడు చెప్పండి.. ఎవరు చెప్పినట్లు ముందు ఈలోకానికి లొక్యం..?

తల్లీ భారతి నీకు శతకోటి వందనాలమ్మ నీకడుపున పుట్టే భాగ్యాన్ని నాకు ప్రసాదించినందుకు...

# అయామ్ విత్ సిబియెన్ ప్లకార్డులతో దివ్యాంగుల ర్యాలీ

## జగన్ రెడ్డి సైకో పాలన పోవాలని
## నాలుగు రోడ్ల జంక్షన్ లో దివ్యాంగుల మానవ హారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** చంద్రబాబు నాయుడికి వస్తున్న ప్రజాదరణ చూడలేకే అక్రమ కేసులు అని దివ్యాంగుల ఆగ్రహం వ్యక్తం చేసారు. బైలుపై వచ్చి 10సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జైలు పక్షి జగన్ రెడ్డికి శుభాకాంక్షలు అని అనకాపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ ఎద్దేవా చేశారు.31కేసులలో దోషిగా ఉన్న జగన్ రెడ్డి రాష్ట్రానికీ ముఖ్యమంత్రి అవ్వడం మన ఖర్మ అని అన్నారు. శనివారం పట్టణంలో చంద్రబాబు నాయుడు కోసం దివ్యాంగులుకథంతొక్కారు. ఎన్టీఆర్ స్టేడియం నుండి నెహ్రూ చౌక్ జంక్షన్ వరకు టీడీపీ దివ్యాంగుల నాయకులు నాథముని ఫణీంద్ర కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నెహ్రూ చౌక్ జంక్షన్ లో మానవ హారం నిర్వహించారు. జగన్ రెడ్డి రహిత ఆంధ్రప్రదేశ్ తమ ధ్యేయమని నినాదాలు చేశారు.సైకో పోతేనే రాష్ట్రానికీ పట్టిన దరిద్రం పోతుందని అన్నారు.అనంతరం పోస్ట్ ఆఫీస్ దగ్గరకి వెళ్ళి చంద్రబాబు కు అండగా ఉంటామని పోస్టు కార్డులు పంపించారు. బాబుతో మేము సైతం అని సంతకాలు చేశారు.జగన్ రెడ్డి నిరంకుశ పాలన వలన రాష్ట్రంలోనీ పరిశ్రమలు తరలి పోతున్నాయని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాధంశెట్టి నీలబాబు, సబ్బవరపు గణేశ్, పోలారపు త్రినాధ్,కొణతాల రత్న కుమారి, ఆళ్ళ రామచంద్రా రావు, పచ్చికూర రాము, విష్ణు చౌదరి,సిద్ది రెడ్డి సూర్యనారాయణ, కర్రి బాబీ,సుర్ సతీష్ కుమార్, బొడ్డేడ శ్రీను, ముతుర్తి మహేష్, కోటి, వేగి సాయి, కర్రి గోపి, ఆళ్ళ జగన్, దొడ్డి రాము, బుద్ద ఈశ్వరారావు, తదితరుల పాల్గొన్నారు.

# కేజీహెచ్‌లో రోగులకు పురంధేశ్వరి పరామర్శ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథరాజు, ఉపాధ్యక్షులు విష్ణుకుమార్ రాజు, నగర అధ్యక్షులు రవీంద్రారెడ్డి కెజిహెచ్ గ్యాస్ట్రోఎంటరాలజీ వార్డును సందర్శించి లివర్ సిర్రోసిస్‌తో బాధపడుతున్న రోగులను పరామర్శించారు.

ప్రస్తుతం, 52 మంది రోగుల పరిస్థితి విషమంగా ఉందని వారిలో 39 మంది మద్యపాన సంబంధిత కారణంగా ఆరోగ్య ఉన్నాయని వైద్యులు తెలిపారు. చీప్ లిక్కర్ తాగడం వల్లే ఈ ఏడాది 4 సార్లు అడ్మిట్ అయ్యానని రాజు అనే రోగిని ఎమ్మెల్యే పురంధేశ్వరి కలిశారు. 160 విలువైన చిన్న బాటిల్ తరచూ తాగేవాడని. తమకు ముగ్గురు పిల్లలు ఉన్నారని, మద్యం తాగవద్దని భార్య కోరిందని తెలిపారు. కానీ అతను వినలేదు. ఇప్పటికైనా చీప్ లిక్కర్ తాగడం మానేయాలని పురందేశ్వరి సూచించారు.

మరికొంత మంది రోగులతో ఆమె మాట్లాడి వైద్యులు, పరికరాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఇంటరాక్షన్ తర్వాత, తాను మళ్లీ జాతీయ ఆరోగ్య మంత్రిని కలుస్తానని మరియు మద్యం నాణ్యతను ధృవీకరించమని మరియు మంచి నాణ్యత గల మద్యం ఉండేలా కఠినమైన ప్రమాణాలు ఉన్నాయని నిర్ధారించుకోవాలని అభ్యర్థించనున్నట్లు ఆమె తెలియజేసారు.

# ఐరెన్ మ్యాన్ అంతర్జాతీయ పోటీలకు నగర కానిస్టేబుల్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవి శంకర్, ఐ.పీ.ఎస్., ప్రోత్సాహం తో నగర పోలీస్ కానిస్టేబుల్ పరవాడ కృష్ణకు అంతర్జాతీయ ఐరన్ మ్యాన్ పోటీలలో పాల్గొనటానికి దివిస్ సంస్థ రూ. 5,75000/-ల ఆర్థిక సహాయాన్ని సిపీ రవిశంకర్ చేతులమీదుగా అందించారు.

నగర పోలీస్ శాఖ నందు సీ.టి.సీ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పరవాడ కృష్ణ ప్రపంచ ఐరన్ మ్యాన్ పోటీలలో అనేక సార్లు పాల్గొనడమే కాకుండా 2018 లో బార్సిలోనా స్పెయిన్ దేశంలో నిర్వహించిన అంతర్జాతీయ పోటీ లో పాల్గొనీ గెలిచి 3000 మందిలో 125 వ స్థానం దక్కించుకొన్నారు.

తిరిగి ఈ సంవత్సరం 2023 డిసెంబర్ 04 వ తారీకున బసిల్టన్, వెస్ట్రన్ ఆస్ట్రేలియా, పెర్త్ నందు పాల్గొనటకు కావలసిన ఆర్థిక సహాయాన్నీ అందించుటకు పోలీస్ కమిషనర్ వారు కోరిన విధంగా దివీస్ జనరల్ మేనేజర్ వై.ఎస్.కోటేశ్వరరావు, విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్ ఏ.రవి శంకర్ చేతుల మీదుగా పరవాడ కృష్ణ కు ఆర్థిక సాహాయాన్ని అందించారు.

ఈ యొక్క పోటీ లో పాల్గొనడానికి అవసరమయ్యే మొత్తం ఖర్చు సుమారు ఐదు లక్షలా డెబ్బై అయిదు వేల రూపాయలను పూర్తిగా అందిస్తున్న దివీస్ సంస్థ యాజమాన్యాన్ని పోలీస్ కమీషనర్ అభినందించారు.

ఈ కార్రమంలో దివీస్ ప్రతినిధులు వరహాల రెడ్డి, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

# 24న బొజ్జన్న కొండ అభివృద్ధికి శంకుస్థాపన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధ బౌద్ధారామం బొజ్జన్న కొండను.7కోట్ల 30 లక్షల రూపాయలతో ఆధ్యాత్మికంతోపాటు ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి తెలిపారు. శనివారం వివేకానంద ఛారిటబుల్ ట్రస్ట్ హాల్లో విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 24న ఆదివారం ఉదయం 10గంటలకు అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరుగుతుందని, వైసీపీ రీజనల్ కోర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డితోపాటు జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ హాజరౌతారన్నారు. ఇప్పటికే తనకోటా నిధులు 45లక్షలతో బొజ్జన్నకొండకురోడ్డునిర్మాణంతోపాటుఇరువైపులా మొక్కలు నాటినట్లు తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖలో పాలన రాజధానిగా చేయనున్నట్లు ప్రకటించడంపై ఎంపీ సత్యవతి హర్షం వ్యక్తం చేశారు. అలాగే అన్ని పార్టీల ఆమోదంతో మహిళా రిజర్వేషన్ బిల్లు అమోదం తెలిపేందుకు చర్యలు చేపట్టిన ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే సీఎం జగన్ స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్ అమలు చేశారన్నారు. అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం నుండి మొట్టమొదట మహిళా ఎంపీగా గెలుపొందిన తను కొత్త పార్లమెంటు భవనంలో జరిగిన పార్లమెంటులో మహిళా బిల్లు సమావేశంలో పాల్గొనడం మర్చిపోలేని అనుభూతి అని అన్నారు. ఈ సందర్భంగా మహిళా బిల్లు రిజర్వేషన్ చర్చలో పాల్గొన్న ఎంపీ సత్యవతిని పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ విష్ణుమూర్తి, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, అంగన్వాడీ వర్కర్స్ జిల్లాఅధ్యక్షుడు మళ్ల శేషు తదితరులుపాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలకవర్గ పదవీ బాధ్యతల స్వీకారోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ తగిన గుర్తింపు ఇవ్వడానికి కృషి చేస్తున్న మంత్రిగుడివాడ అమర్నాథ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు, సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీకి విధేయులుగా పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు అందరికీ ప్రాధాన్యతా క్రమంలో తగిన గుర్తింపునివ్వడానికి కృషి చేస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు పేర్కొన్నారు. అనకాపల్లిలో ప్రసిద్ధి చెందిన దేవుని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకార కార్యక్రమం, చైర్మన్ ఎన్నిక కార్యక్రమాలు శనివారం ఆలయ ప్రాంగణంలో వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ ధర్మకర్తలుగా సకలా రాజ్యలక్ష్మి గోవిందరావు, శ్రీధరాల కోమలి, సుంకర వెంకటేశ్వరరావు, ఉమ్మిని పైడిరాజు, రాజాన లక్ష్మి, సూరిశెట్టి చిన సన్యాసిరావు, బెల్లాన అనురాధ, ఆలయ ప్రధాన అర్చకులు పులకండం గిరిబాబు గారు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన చైర్మన్ ఎన్నికల్లో సకలా రాజ్యలక్ష్మి గోవిందరావును చైర్మన్ గా ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎం శ్రీధర్, ఈవో కీర్తి ఆదినారాయణ, దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గా ఎన్నికైన సకల రాజ్యలక్ష్మి గోవిందరావు దంపతులను, ధర్మకర్తలను పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అసుపత్రి డైరెక్టర్ డాక్టర్ జి రామ్మూర్తి, శ్రీ నూకాంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, భోగలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు, సుంకరమెట్ట సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ కే ఎం నాయుడు, సిద్ధి లింగేశ్వర దేవస్థానం చైర్మన్ నుదురుపాటి తాతాజీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండా రమేష్ గుప్తా, మాజీ కౌన్సిలర్లు పలకా రాము, పలకా సత్యనారాయణ, నడిశెట్టి మదన్ మోహన్, దాడి నారాయణరావు, పెతకంశెట్టి జగన్మోహన్రావు, అసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ మున్నూరు శ్రీనివాసరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుకొండ రాఘవ, పీలా శ్యామ్, గైపూరి రాజు, కడిమిశెట్టి సతీష్, ఆడారి శ్రీనివాసరావు, వేగి త్రినాథ్, కొండూరు రవీంద్రనాథ్, ఉగ్గిన అప్పారావు, శ్రీధర్రాల మనోజ్, కాండ్రేగుల వెంకట జగ్గారావు, సిహెచ్ వాసు, బొలిశెట్టి మాధవ, భాస్కరరావు, బుద్ధ రమణాజీ, భాస్కర్ రావు, గొల్లవిల్లి నరసింగ రావు, నాగులాపల్లి వీర్రాజు, డొంక సత్తిబాబు, బోండా వాసు, గణేష్, సురేష్, శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం చైర్మన్ యడ్ల తినాధరావు తదితరులు పాల్గొన్నారు.



# అన్నప్రసాద కార్యక్రమంలో నగర మేయర్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె ఆరిలోవ బాలాజీ నగర్ లో గౌతమ బుద్ధ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ తొలి పూజ్యుడు గణనాథుడిని దర్శించుకుంటే ఎటువంటి ఆటంకాలు కలగవని అన్నారు. గౌతమ బుద్ధ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషమని, పదిమందికి ఆకలి తీర్చే కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వలన ఆ భగవంతుడు మనల్ని ఎల్లవేళలా కాపాడుతాడని తెలిపారు.

National Seminar
Recent Trends on Applications of Radio Isotopes & Radiation Technologies
ARIRT – 2023
Andhra University, Visakhapatnam,
September 28-29, 2023
Organized by
Department of Nuclear Physics, Andhra University, Visakhapatnam
&
National Association for Application of Radioisotopes

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676